
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5

కృష్ణా జిల్లా వార్తలు

శనివారం 7 జూన్ 2025





మచిలీపట్నంలోని మంగినపూడి తీరం శుక్రవారం జన కెరటమై ఎగసిపడింది. మసులా బీచ్ ఫెస్టివల్ రెండో రోజూ అదే ఉత్సాహం కొనసాగింది. పారాగ్లైడింగ్, స్పీడ్ బోటింగ్, హెలీరైడ్‌లతో పర్యాటకులు సందడి చేశారు. పట్టలేని ఆనందంతో కేరింతలు కొట్టారు. ఎగసి పడుతున్న ఆలలపై సాగిన కెనోయింగ్, కయాకింగ్ పోటీలు ఆకట్టుకున్నాయి. బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ నువ్వానేనా అన్నట్టు హోరాహోరీగా సాగాయి. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు కనులవిందు చేశాయి. జబర్దస్త్ నటులు నవ్వులు పూయించారు. యాంకర్ ఉదయభాను తన మాటలతో, గాయని గీతా మాధురి అద్భుతమైన గానంతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.

- మచిలీపట్నం, ఆంధ్రజ్యోతి

కరెంట్ షాక్

కానూరు ఆటోనగర్‌లోని పారిశ్రామికవేత్తలకు ఝలక్

- ముందస్తు సమాచారం లేకుండా అదానీ స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు
- సంతకం లేని ఓ నోటీసు అందజేసి హడావిడిగా..
- నిన్నటివరకు రూ.8 వేల బిల్లు.. నేడు రూ.లక్ష దాటిపోయి..
- స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయటంపై పారిశ్రామికవేత్తల ఆగ్రహం

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని పారిశ్రామిక యూనిట్లకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా 'అదానీ' సిబ్బంది బలవంతంగా స్మార్ట్ మీటర్లు అమర్చడంపై దుమారం రేగుతోంది. ముందుగా తెలియజేయకపోవడమే కాదు.. పరిశ్రమల యాజమాన్యాల అనుమతి కూడా తీసుకోకుండా, సంతకం లేని ఓ నోటీసును అందజేసి బిగించిన ఈ స్మార్ట్ మీటర్లకు ఇప్పుడు రూ.లక్షల్లో బిల్లులు బాదుతున్నాయి. వైసీపీ హయాంలో జరిగిన ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖ అధికారులు దొడ్డిదారిన అమలు చేయటంపై పారిశ్రామికవేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జూన్‌లో గుండెలదిరేలా బిల్లులు రావడంతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా (ఎంఎస్ఎంఈ) రంగాల పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): కానూరు ఆటోనగర్‌లోని పారిశ్రామిక యూనిట్లకు అదానీ సిబ్బంది నెల రోజుల కిందట బలవంతంగా స్మార్ట్ మీటర్లను బిగించింది. వీటిని బిగించే ముందు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. స్మార్ట్ మీటర్లను ఏర్పాటుచేసే రోజున ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) పేరుతో ఆపరేషన్ సెక్షన్ నుంచి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఇచ్చినట్టుగా ఒక నోటీసును అందజేశారు. ఆ నోటీసుపై కనీసం ఆపరేషన్ సెక్షన్‌కు చెందిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతకం కూడా లేదు. కేవలం సర్వీసు నెంబర్, కేటగిరీ, సబ్ డివిజన్ ఖాళీలను పెన్నుతో రాసి మాత్రమే ఇచ్చారు.

సంతకంలేని ఓ నోటీసుతో..

ఆ నోటీసులో.. మీ సర్వీసు నెంబర్ ఫలానా అంటూ ఏపీఈఆర్‌సీ టారిఫ్ ఆర్డర్ 2019-20, 398 గైడ్‌లైన్స్ ప్రకారం లీడ్ బ్లాక్‌ను మీటరు నుంచి తొలగించామని, ఇక నుంచి యుటిలిటీ పవర్ ఫ్యాక్టర్‌ను మెయిన్‌టైన్ చేయాల్సిందిగా పేర్కొన్నారు. అలాగే, లోడ్ లేనపుడు కెపాసిటర్‌ను ఆఫ్ చేసుకోవాలని, పీఎఫ్‌కు తగినంత (ఎక్కువ, తక్కువ కాకుండా) కెపాసిటర్‌ను కలుపుకోవాలని, అవసరమైతే ఆటోమేటిక్ పవర్ ఫ్యాక్టర్ కంట్రోలర్ (ఏపీఎఫ్‌సీ) పెట్టుకోవాలని కూడా నిర్దేశించారు. రోజూ మీటర్ కేడబ్ల్యూహెచ్, కేవీఏహెచ్, పవర్ ఫ్యాక్టర్‌ను చెక్ చేయాలని, ఇవన్నీ పాటించకపోతే అధిక విద్యుత్ బిల్లులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే, ఈ నోటీసుపై విద్యుత్ శాఖ అధికారుల సంతకాలు లేవు. నోటీసులను కూడా విద్యుత్ శాఖ అధికారులు ఇవ్వలేదు. అదానీ సిబ్బందే ఈ సంతకం లేని నోటీసులను తీసుకురావటం గమనార్హం. విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నిస్తే తాము నోటీసులు ఇవ్వలేదని చెబుతున్నారు. అలాంటపుడు అదానీ సిబ్బందికి దుందుడుకుతనంగా వ్యవహరించే అధికారం ఎవరిచ్చారని పారిశ్రామికవేత్తలు ప్రశ్నిస్తున్నారు.



అదానీ స్మార్ట్ విద్యుత్ మీటర్



(As Per APERC REG.NO.5 of 2004)

CIRCLE	NTR
BILL DATE	05-05-25 17:00
BILL NUMBER	55
M S RATNAM MOTORS LT	
USC NO	6521223015058
SECTION	KANURU
DISTRIBUTION	23 HV 2 Zo
SRM ID	D65210C-T0504
MACHINE CODE	NA
GOVT SUBSIDY	0.00
BILL AMT	8653.00
ARREARS	-1343.00
TOTAL DUE	7310.00

మే నెల బిల్లు రూ.8,653



CIRCLE	NTR
BILL DATE	02-06-25 14:38
BILL NUMBER	1345
M S RATNAM MOTORS LT	
USC NO	6521223015058
SECTION	KANURU
DISTRIBUTION	23 HV 2 Zo
SRM ID	D65210C-T0601
FPPCA Charges (06/25)	336.75
FPPCA Charges (04/25)	242.80
Loss/Gain (+ / -)	0.32
GOVT SUBSIDY	0.00
BILL AMT	116488.00
ARREARS	0.00
TOTAL DUE	116488.00

జూన్ నెల బిల్లు రూ.1,16,488

రూ.5 వేల నుంచి రూ.1.16 లక్షల వరకు కరెంటు బిల్లు

ఉదాహరణకు కానూరు ఆటోనగర్‌లో సర్వీసు నెంబర్ 6521223015058 కలిగిన యూనిట్‌కు మే నెలలో యాజమాన్యం అందుబాటులో లేనపుడు, కేవలం సిబ్బంది ఉన్నప్పుడు అదానీ సిబ్బంది వచ్చి హడావిడి చేశారు. అత్యవసరంగా మీటర్ మార్చాలని విద్యుత్ శాఖ మిగతా 6లో..

స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగులగొడతాం

- నైజాంపేటలో స్మార్ట్ మీటర్లు ధ్వంసం చేసిన స్థానికులు
- బిగించడానికి వచ్చిన సిబ్బందిపై ఆగ్రహం



స్మార్ట్‌మీటర్‌ను ధ్వంసం చేస్తున్న స్థానికులు

గుడివాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): ఇళ్లకు దౌర్జన్యంగా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తే పగులగొడతామని స్థానికులు హెచ్చరించారు. శుక్రవారం నైజాంపేటలో స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్న సిబ్బందిని స్థానికులు అన్వర్, రఫీవుల్లా, గులాబీ, సీపీఎం నాయకుడు బి.వి.శ్రీనివాసరావు అడ్డుకున్నారు. బిగించడానికి తెచ్చిన స్మార్ట్ మీటర్‌ను పగులగొట్టి నిరసన తెలిపారు. ఇళ్లకు స్మార్ట్‌మీటర్‌ల ఏర్పాటును ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. స్థానికులు నూరున్నీసా, నజ్మా, హుసేన్, హుమాయున్, మాలిన్, రేష్మా, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

యోగాను జీవనంలో భాగం చేసుకోవాలి

8లో

మచిలీపట్నానికి పూర్వ వైభవం

● మంత్రి కొల్లు రవీంద్ర

6లో

2025-26 అడ్మిషన్లు జరుగుచున్నవి
ప్రభాస్ కాలేజెస్
కేదారేశ్వరపేట, విజయవాడ -3.
Inter, Degree, PG & B.Ed.,
తక్కువ ఫీజు కార్పొరేట్ విద్య
Ph : 7670941483, 9963472819.



మచిలీపట్నం లేడీయాంప్తిల్ కళాశాలలో చీకట్లలో టీచర్ల ఇబ్బందులు

ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌లో గందరగోళం

(మచిలీపట్నం - ఆంధ్రజ్యోతి): జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయుల కౌన్సెలింగ్‌లో తీవ్ర గందరగోళం నెలకొంది. మచిలీపట్నం లేడీయాంప్తిల్ జూనియర్ కళాశాలలో కౌన్సెలింగ్ ప్రక్రియ జరుగుతోంది. శుక్రవారం రాత్రి 8 గంటలకు కూడా జిల్లా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల బదిలీల ప్రక్రియ ప్రారంభం కాలేదు. గతంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించేవారు. ప్రస్తుతం లేడీ యాంప్తిల్ కళాశాలలో నిర్వహిస్తుండటంతో అక్కడ ప్రాంగణంలో సౌకర్యాలు లేవు. దీంతో ఉపాధ్యాయులు చీకట్లో చెట్ల కింద పడిగాపులు పడుతున్నారు. ఒక సమయంలో ప్రాంగణమంతా చీకటిగా ఉండటం, పాములు సంచరించటంతో పరుగులుపెట్టారు. సౌకర్యాలున్న జిల్లా పరిషత్ కార్యాలయంలో కాకుండా ఎలాంటి సౌకర్యం లేని లేడీయాంప్తిల్ జూనియర్ కళాశాలలో కౌన్సెలింగ్ నిర్వహించటం పట్ల టీచర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న చోట కౌన్సెలింగ్ నిర్వహించాలని కోరుతున్నారు. కాగా, గుడివాడ పురపాలక సంఘంలో ఏడుగురు హెచ్ఎంలకు కౌన్సెలింగ్ నిర్వహించారనీ, వీరికి కౌన్సెలింగ్ సమయంలో రోస్టర్ విధానాన్ని పాటించలేదని పలువురు టీచర్లు డీఈవోను ప్రశ్నించారు.

తహసీల్దార్ల బదిలీ

» ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ బాలాజీ


మచిలీపట్నం, జూన్6 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆరుగురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 10వ తేదీలోగా బదిలీ అయిన అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో రిపోర్టు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మెజిస్టీరియల్ సెక్షన్‌లో పనిచేస్తున్న బి.మురళీకృష్ణను బాపులపాడు తహసీల్దార్‌గా బదిలీ చేశారు. బాపులపాడు తహసీల్దార్ వి.నాగ భూషణాన్ని మచిలీపట్నం నార్త్ తహసీల్దార్‌గా, కోడూరు తహసీల్దార్ బి.శ్రీనునాయక్‌ను మచిలీపట్నం ఆర్డీవో కార్యాలయ ఏవోగా, కలెక్టరేట్ ఏవోగా పనిచేస్తున్న సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్‌ను నాగాయలంక తహసీల్దార్‌గా, నాగాయలంక తహసీల్దార్ ఎం.హరనాథను కలెక్టరేట్‌లోని ల్యాండ్ అక్విజేషన్ ప్రత్యేక తహసీల్దార్‌గా, కలెక్టరేట్‌లో ల్యాండ్ అక్విజేషన్ ప్రత్యేక తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఏఎస్ఎన్ రాధికను కలెక్టరేట్ ఏవోగా బదిలీ చేశారు. వీరితోపాటు మరో 24 మంది డిప్యూటీ తహసీల్దార్లు, 17మంది సీనియర్ అసిస్టెంట్‌లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

రూ.13,500 కోట్లు

కేడీసీసీబీ ఈ ఆర్థిక సంవత్సరం లావాదేవీల లక్ష్యం

- » ప్రస్తుత లావాదేవీలు రూ.11,500 కోట్లు
- » డ్వాక్రా సంఘాలను 7,500 నుంచి 10 వేలకు పెంచుతాం
- » బంగారు రుణాలు లక్ష్యం రూ.1500 కోట్లు
- » కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురామ్

మచిలీపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): కృష్ణాజిల్లా కేంద్ర సహకార బ్యాంకు (కేడీసీసీబీ) ప్రస్తుతం రూ.11,500 కోట్ల లావాదేవీలతో కొనసాగుతోందని, ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా రూ.13,500 కోట్లకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురామ్ అన్నారు. శుక్రవారం తొలిసారిగా మచిలీపట్నంలోని కేడీసీసీబీ ప్రధాన కార్యాలయానికి ఆయన వచ్చారు. వివిధ విభాగాలను సీఈవో శ్యామ్ మనోహర్‌తో కలిసి పరిశీలించారు. ఆయా విభాగాల అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేడీసీసీబీ పరిధిలో 7,500 డ్వాక్రా సంఘాలు ఉన్నాయని, వాటి సంఖ్యను రూ.10వేలకు పెంచుతామన్నారు. ఆర్థిక లావాదేవీలు సక్రమంగా నిర్వహించే ఒక్కో డ్వాక్రా సంఘానికి సీఎం చంద్రబాబు సూచనలతో రూ.20లక్షల వరకు రుణం అందిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న చైర్మన్ నెట్టెం రఘురామ్

పంట రుణాల లక్ష్యం రూ.2వేల కోట్లు

ఈ ఏడాది రూ.1500 కోట్లు రైతులకు పంట రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించామని, ఈ మొత్తాన్ని రూ.2వేల కోట్లకు పెంచుతున్నట్టు మిగతా 6లో..

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన

విద్యాదాత అస్తమయం

- » కోయంబత్తూరులోని స్వగృహంలో వృద్ధాప్యంతో చల్లపల్లి రాజా తనయుడు, అంకినీడు ప్రసాద్ మృతి
- » ఎంపీగా, ఆలయాలకు ట్రస్టీగా, హైస్కూల్ కరస్పాండెంట్‌గా విశేష సేవలు
- » మంత్రి నారా లోకేశ్ సంతాపం



చల్లపల్లి/వన్‌టౌన్/విజయవాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): చల్లపల్లి రాజా తనయుడు, మచిలీపట్నం మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీమంతు రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్ (86) శుక్రవారం ఉదయం తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులోని స్వగృహంలో కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. అంకినీడు ప్రసాద్ అప్పుడప్పుడూ చల్లపల్లి కోటకు వచ్చి కొన్నాళ్లు ఇక్కడ ఉండేవారు. చల్లపల్లిలోని శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్(ఎస్ఆర్‌వైఎస్‌పీ) హైస్కూల్ అండ్ కళాశాలకు ఆయన కరస్పాండెంట్‌గా ఉన్నారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశారు. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాలైన మోపిదేవి సుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయం, పెదకళ్లేపల్లి దుర్గా నాగేశ్వరస్వామి ఆలయం, శ్రీకాకుళం శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయం, యార్లగడ్డ శివాలయానికి ట్రస్టీగా కొనసాగుతున్నారు.

బందరు ఎంపీగా సేవలు

1967లో భారత పార్లమెంటుకు నాల్గవసారి జరిగిన ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన అంకినీడు ప్రసాద్ 60 వేల పైచిలుకు ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. 1967-72 మధ్య బందరు ఎంపీగా సేవలు అందించారు.

రేపు మచిలీపట్నం శివగంగలో అంత్యక్రియలు

అంకినీడు ప్రసాద్ అంత్యక్రియలు ఆదివారం మచిలీపట్నం శివగంగలో నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కోయంబత్తూరు నుంచి ఆయన భౌతికకాయాన్ని శనివారం ఉదయం హైదరాబాద్‌కు, అక్కడ నుంచి రోడ్డుమార్గంలో మిగతా 6లో..

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in.
ఫోన్ : 0435-2432322. ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1)మెసర్స్ సన్‌రైజ్ మెరైన్ సర్వీసెస్, 16-23-60/1, అయోధ్య నగర్, రోడ్ నం.2, డైరీ ఫామ్ సెంటర్, కాకినాడ, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533001. నం.2. శ్రీమతి కోట లక్ష్మి వనిత కుమారి భర్త కోట శ్రీనివాస్, 76-6-19/1, భగత్‌సింగ్ రోడ్, స్వాతి థియేటర్ సమీపాన, భవానిపురం, విజయవాడ-520012. నం.3. శ్రీ కోట శ్రీనివాస్ తండ్రి కోట సాంబశివరావు, 76-6-19/1, భగత్‌సింగ్ రోడ్, స్వాతి థియేటర్ సమీపాన, భవానిపురం, విజయవాడ-520012. నం.4. శ్రీ చల్లా జగన్ మోహన్‌రావు తండ్రి చల్లా లక్ష్మయ్య, 11-10-11, అమ్మిశెట్టి వారి వీధి, ఫిష్ మార్కెట్ సమీపాన, కొత్తపేట, విజయవాడ-533223 నుండి 03-06-2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 02-06-2025 నాటికి రూ. 2,06,44,895/- (రూపాయలు రెండు కోట్ల ఆరు లక్షల నలభై నాలుగు వేల ఎనిమిది వందల తొంభై ఐదు మాత్రమే) లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి/ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు
షెడ్యూల్ - బి : (శ్రీ చల్లా జగన్ మోహన్ రావు తండ్రి చల్లా లక్ష్మయ్యకు చెందిన ఆస్తి)
కృష్ణ జిల్లా, విజయవాడ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ టౌన్, భవానిపురం, వద్ద గల విస్తీర్ణం 471 చ.గజాలు లేదా 395.25 చ.మీటర్లు స్థలం ప్లాట్ నం.173లోని బ్లాక్ నం.18, డి.నం.76-18-173, ఆర్.ఎస్ నం.లు.16/ఎ, 14/బి, 24/1, 25/1ఎ, 49/1బి, 15/2, 50/3ఎ3, 50/2, 50/3ఎ1, 14/2.16/5ఇ, 16/3, 16/2బి, 16/1ఇ, 11 15/1, 50/1, 15/2.53/డి1ఎ, 13/4ఎ, 24/2, 14/1బి, 16/1డి, 16/3ఎ, 16/2ఎ, 16/3ఇ కలిగిన అన్ని అనుబంధాలు మరియు అన్ని సౌలభ్యహక్కులతో. సరిహద్దులు: తూర్పు: కరుమూరి మల్లికార్జున రావు యొక్క ప్లాట్ నం.180 ఆస్తి, దక్షిణం: బొగ్గవరపు వెంకటేశ్వర రావు & కోట వెంకట సుబ్బారావు యొక్క ప్లాట్ నం.లు.171&172 ఆస్తి, పశ్చిమం: రోడ్, ఉత్తరం: కొనకళ్ల నాగేశ్వర రావు యొక్క ప్లాట్ నం.174 ఆస్తి.

రిజర్వు ధర: రూ. 2,50,00,000/-
(రూపాయలు రెండు కోట్ల యాభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది:	ప్రదేశం
27-06-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ-గవర్నర్‌పేట శాఖ, డోర్ నం. 29-36-18, మల్లాది వారి వీధి, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, కృష్ణ-520002. టెలిఫోన్ నం.0866-2432436, సెల్ నం.9346204818

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ-గవర్నర్ పేట శాఖ, డోర్ నం. 29-36-18, మల్లాది వారి వీధి, మ్యూజియం రోడ్, గవర్నర్‌పేట్, విజయవాడ, కృష్ణ-520002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.0866-2432436, సెల్ నం.9346204818 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికేట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 05-06-2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com


డ్యాన్సర్లతో హరిహరవీరమల్లు చిత్ర కథానాయకి నిధి అగర్వాల్


బీచ్ ఫెస్టివల్‌కు తరలివచ్చిన పర్యాటకులు


ఫుడ్‌స్టాళ్ల వద్ద జనం

మంగినపూడి బీచ్‌లో ఎగసిన

ఆనంద కెరటాలు!

సముద్రక్రీడలు వీక్షిస్తూ, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకిస్తూ, ఫుడ్‌స్టాళ్లలో రుచులను ఆస్వాదిస్తూ ..

సందడిగా మసులా బీచ్ ఫెస్టివల్ ● రెండో రోజూ ఫెస్టివల్‌కు పోటెత్తిన పర్యాటకులు

మసులా బీచ్ ఫెస్టివల్ శుక్రవారం రెండో రోజుకు చేరింది. మంగినపూడి బీచ్‌కు వేలాదిగా జనం పోటెత్తారు. సముద్ర క్రీడలను ఆస్వాదిస్తూ, సాంస్కృతిక కార్యక్రమా లను తిలకిస్తూ ఫుడ్ స్టాళ్లలో వివిధ రకాల రుచులను ఆస్వాదిస్తూ మదితీరాన ఉప్పొంగిన ఆనంద కెరటాలు ఎదలో సవ్వడి చేస్తుంటే పర్యాటకులు సంతోషంగా గడిపారు.


బీచ్ కబడ్డీలో తలపడుతున్న బిహార్, తెలంగాణ మహిళా జట్లు


కెనోయింగ్ పోటీలో పాల్గొంటున్న క్రీడాకారులు

వాటర్ స్పోర్ట్స్‌కు కేంద్రంగా మచిలీపట్నం బీచ్

● తీర్చిదిద్దుతామన్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): 'మంగినపూడి బీచ్ క్రీడలకు అనువైంది. వాటర్ స్పోర్ట్స్‌కు కేంద్రంగా, బీచ్ క్రీడలకు హబ్‌గా మారుతుంది.' అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం మంత్రి పలు క్రీడలను ప్రారంభించారు. పర్యాటక కేంద్రంగా మంగినపూడి బీచ్‌ను తీర్చిదిద్దేందుకు వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులను ఆహ్వానించామని మంత్రి తెలిపారు. రానున్న కాలంలో బీచ్‌ను కేంద్ర ప్రభుత్వ నిధులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. బీచ్‌లో పిల్లలు ఆడుకునేందుకు వివిధ క్రీడలను పరిచయం చేస్తున్నామన్నారు. రంగుల రాట్నం తదితర క్రీడలను ఏర్పాటు చేశామన్నారు.

హోరాహోరీగా బీచ్ కబడ్డీ పోటీలు

రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నిర్వహిస్తున్న 12వ జాతీయ బీచ్ సీనియర్ కబడ్డీ పురుషులు, మహిళల పోటీలు హోరాహోరీగా జరిగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన 22 మహిళా జట్లు, 23 పురుష టీములు పాల్గొన్నాయి. మహిళా జట్ల మధ్య జరిగిన పోటీల్లో బిహార్‌పై ఉత్తరప్రదేశ్, గోవాపై హరియాణ, ఢిల్లీపై ఆంధ్రప్రదేశ్, విదర్భపై హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణపై వెస్ట్‌బెంగాల్, పాండిచ్చేరిపై పంజాబ్, ఉత్తరాంచల్‌పై తమిళనాడు, కర్ణాటకపై రాజస్థాన్ జట్లు విజయం సాధించాయి. పురుషుల కబడ్డీ పోటీల్లో ఒడిస్సాపై కేరళ జట్టు, విదర్భపై ఢిల్లీ, చత్తీసగఢ్‌పై మహారాష్ట్ర, జార్ఖండ్‌పై హరియాణ, తెలంగాణాపై ఏపీ, కర్ణాటకపై ఉత్తరాఖండ్, పాండిచ్చేరిపై ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌పై తమిళనాడు జట్లు విజయం సాధించాయి.

రసవత్తరంగా కెనోయింగ్, కయాకింగ్ సముద్ర క్రీడలు

మచిలీపట్నం టౌన్: రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కెనోయింగ్, కయాకింగ్ జల క్రీడలను మంగినపూడి బీచ్‌లో నిర్వహిస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పోటీలను మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. కయాకింగ్ క్రీడాకారులు పడవల మీద పోటీ పడగా, కయాకింగ్ క్రీడాకారులు తెడ్లతో పోటీపడ్డారు.

ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నాం



మంగినపూడి బీచ్‌లో ప్రప్రథమంగా జలక్రీడలు నిర్వహిస్తున్నాం. 29 రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొంటున్నారు. మంగినపూడి బీచ్ పోటీలకు ఎంతో అనుకూలంగా ఉంది.

- దావులూరి సురేంద్రబాబు, కయాకింగ్, కెనోయింగ్ క్రీడల రాష్ట్ర అధ్యక్షుడు

కయాకింగ్ క్రీడాకారుడికి అభినందన

మంగినపూడి బీచ్ పోటీల్లో చెన్నైకు చెందిన కయాకింగ్ క్రీడాకారుడు రమణ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాండిచ్చేరి నుంచి చెన్నైకు సముద్రయానం చేసి లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డును సాధించిన ఆయనను మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ ప్రత్యేకంగా అభినందించారు.


లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన చెన్నై క్రీడాకారుడు రమణను అభినందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డీకే బాలాజీ

వెలుగుజిలుగుల బందరు

మంగినపూడిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్న దృష్ట్యా మచిలీపట్నం నగర వీధులను విద్యుత్ దీపాలతో అలంకరించారు. కోనేరు సెంటర్ తదితర ప్రాంతాల్లో వెలుగుజిలుగులతో దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నాయి.


కోనేరుసెంటర్‌లో విద్యుద్దీపకాంతులు

ప్రత్యేక ఆకర్షణగా బెల్ యాంటీ డ్రోన్ సిస్టం

ఆపరేషన్ సిందూర్‌లో కీలకపాత్ర పోషించిన మచిలీపట్నం బెల్ కంపెనీలో తయారుచేసిన డీ4 యాంటీ డ్రోన్ సిస్టమ్‌ను మసులా బీచ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. ఫెస్టివల్‌లో అది ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


ప్రదర్శనలో ఉంచిన యాంటీడ్రోన్ సిస్టం

చిలకజోస్యానికి భలే డిమాండ్

బీచ్ ఫెస్టివల్‌లో చిలకజోస్యం చెప్పేందుకు శ్రీశైలం, కర్నూలు ప్రాంతానికి చెందిన జ్యోతిషులు 30 మంది వచ్చారు. జోస్యం చెప్పించుకునేందుకు పలువురు ఆసక్తి చూపారు. దీంతో చిలక జోస్యానికి భలే డిమాండ్ ఏర్పడింది.


చిలక జోస్యం చెప్పేందుకు వచ్చిన జ్యోతిషులు

కొత్త అనుభూతులు పంచుతున్న హెలీరైడ్

మచిలీపట్నం టౌన్/కృత్తివెన్ను: బీచ్ ఫెస్టివల్‌లో శుక్రవారం హెలీరైడ్స్‌ను కలెక్టర్ బాలాజీతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు. అనంతరం హెలీకాప్టర్‌లో బీచ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. హెలీరైడ్ బందరు నగరాన్ని క్షణాల్లో చుట్టొస్తూ పర్యటకులకు కొత్త అనుభూతిని పంచుతోంది. 6 నుంచి 9 నిమిషాల పాటు రైడ్ ఉండగా, ప్రతి ట్రిప్పుకు ఆరుగురు యాత్రికులు వెళ్లే సదుపాయం ఉంది. ట్రిప్పుకు ప్రతి మనిషికి రూ.4,500 ధరను నిర్ణయించారు. నగరాన్ని పైనుంచి చూసేందుకు యాత్రికులు ఉత్సాహం చూపుతున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు హెలీరైడ్ జరుగుతుంది. తొలిరోజు వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో 5 గంటలకే నిలిపివేసారు.


హెలీరైడ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ

గాల్లో చక్కర్లు కొడుతూ ప్యారారైడ్

మచిలీపట్నం(కృత్తివెన్ను): అతి తక్కువ సమయంలో సాగర తీరంలో జరుగుతున్న బీచ్ ఫెస్టవల్‌ను పై నుంచి వీక్షించేందుకు ప్యారారైడ్‌ను ఏర్పాటు చేశారు. 1 లేదా 2 నిమిషాల్లోనే గాల్లో చక్కర్లు కొడుతున్న ఈ రైడ్‌లో ఒకరు మాత్రమే వెళ్లే వెసులుబాటు ఉంది. దీనికి టికెట్ ధరను రూ.2,000గా నిర్ణయించారు. వీటితోపాటు స్పెషల్ కార్ల రైడ్స్, గుర్రపు స్వారీలు, చిన్నారులకోసం జెయింట్ వీల్స్ ఏర్పాటు చేశారు. అవన్నీ పర్యాటకులను మైమరిపిస్తున్నాయి.

ఫెస్టివల్‌లో మొబైల్ టవర్స్

పెద్ద సంఖ్యలో వచ్చే యాత్రికుల వల్ల సెల్‌ఫోన్ సిగ్నల్స్‌కు ఆటంకం కలగకుండా ఉండేందుకు వీలుగా ఫెస్టివల్‌లో మొబైల్ టవర్స్‌ను తాత్కాలికంగా ఏర్పాటు చేశారు.

వాటర్ మ్యూజిక్ షో

బీచ్ ఫెస్టివల్స్‌లో వాటర్ మ్యూజిక్ షో చిన్నారులను ఆకట్టుకుంది. సంగీతంకు తగ్గట్టుగా లైటింగ్ వాటర్ ప్రదర్శన జరుగుతుండటంతో చిన్నారులు ఉత్సాహంగా వీక్షిస్తున్నారు.


వాటర్ మ్యూజిక్ షో వద్ద పర్యాటకులు

గుర్రపు డెక్క ఎందుకు తీయించలేదు

● ఇరిగేషన్ అధికారులపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆగ్రహం.. ఇరిగేషన్ పనులపై అసంతృప్తి

● రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, విజయవాడ పల్లపు ప్రాంతాలకు వరద ముంపు లేకుండా చూడాలని ఆదేశం


రైతుల సమస్యలు వింటున్న కలెక్టర్ లక్ష్మీశ

ఇబ్రహీంపట్నం, జూన్ 6(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్ వుంచుకొస్తున్నా కాలువల్లో గుర్రపు డెక్క తీయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇరిగేషన్‌శాఖ అధికారులపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వెలగలేరు వద్ద పులివాగు గండ్ల మరమ్మతులు, వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ ఆధునీకరణ పనులు, బీడీసీ లెఫ్ట్ బండ్‌పై 3.9 కిలోమీటర్ల వద్ద నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనుల్ని ఇరిగేషన్‌శాఖ అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరద ముంపు రాకుండా ఎన్ని పనులు చేసినా కాలువల్లో గుర్రపు డెక్క ఉంటే వరద పొలాలపై పడుతుందని అన్నారు. ఈసీజన్‌లో బుడమేరు పరివాహక ప్రాంతంలో పంట పొలాలకు ఎలాంటి నష్టం లేకుండా కాలువల్లో గుర్రపుడెక్క, తూటు కాడ, జమ్మి పూర్తిగా తొలగించాలని ఆయన ఆదేశించారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ వద్ద బుడమేరు ప్రక్షాళనకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించారు. రెగ్యులేటర్ వరకు పులివాడు, కోతుల వాగు తదితర వాగుల నుంచి వచ్చే వరద పరిస్థితిని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ కింద నుంచి ఎనికేపాడు యూటీ వరకు పాత కాలువకు సమాంతరంగా కొత్త కాలువ నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభించలేదని అధికారులను కలెక్టర్ ప్రశ్నించారు. పాత కాలువకు సమాంతరంగా కొత్త కాలువ తవ్వితే ఎనికేపాడు యూటీ వరకు ఎంత వరదను కొల్లేరులోకి పంపవచ్చని కలెక్టర్ అడుగగా 30 వేల క్యూసెక్కుల వరదను పంపొచ్చని అధికారులు సమాధానమిచ్చారు. ఈపనులకు డీపీఆర్ సిద్ధం చేసి శుక్రవారం సీఎం చంద్రబాబునాయుడు నిర్వహించే ఇరిగేషన్‌పై సమీక్షలో బుడమేరు విషయాన్ని పెట్టామని వారు తెలిపారు. అక్కడి నుంచి బీడీసీ లెఫ్ట్ బండ్‌పై 3.9 కిలో మీటర్ వద్ద నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనుల్ని కలెక్టర్ పరిశీలించారు. గండ్లు పడిన పదేశం వద్ద రిటైనింగ్ వాల్ పటిష్టంగా నిర్మిస్తేనే ఈసీజన్‌లో వచ్చే వరదను బీడీసీ ద్వారా సురక్షితంగా కృష్ణాలోకి మళ్లించగలమన్నారు. పనులు వేగంగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి విజయవాడ పల్లపు ప్రాంతాల ప్రజలకు బుడమేరు వరద ముంపు భయం లేకుండా చూడాల్సిన బాధ్యత ఇరిగేషన్ అధికారులపై ఉందన్నారు. పులివాగు గండ్ల మరమ్మతు పనులపై తప్ప మిగిలిన పనులపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.

నా పొలంలో గుంతను పూడ్పించండయ్యా

● కలెక్టర్‌కు కవులూరు రైతు మొర

పనుల పరిశీలనకు వచ్చిన కలెక్టర్ ఎదుట కవులూరు గ్రామానికి చెందిన రైతు చెరుకూరి సాంబశివరావు తన గోడును వెల్లబోసుకున్నాడు. గత ఏడాది బుడమేరు వరదలకు పడిన గండ్ల వల్ల తన పొలంలో 20 అడుగుల గొయ్యి పడిందని దాన్ని గండ్ల మరమ్మతుల చేస్తున్న కాంట్రాక్టర్‌ను పూడ్పించమంటే నువ్వే పూడ్చుకోమన్నాడని తెలిపారు. కలెక్టర్ అధికారులను పిలిచి రైతు పొలంతో పడిన గండిని కూడా పూడ్చాలని ఆదేశించారు. ఇంకా రైతులు ఎవరు ఇబ్బంది పడుతున్నారో వారందరికీ ఎలాంటి నష్టం లేకుండా చూడాలన్నారు. ఇరిగేషన్ ఎస్ఈ మోహన్‌రావు, స్పెషల్ డివిజన్ ఈఈ గంగయ్య, డీఈ సత్యనారాయణ, డీఈ అప్పారెడ్డి, ఏఈ వెంకటేష్ పాల్గొన్నారు.

టీడీపీతోనే సహకార సంఘాలు బలోపేతం

● ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ప్రమాణస్వీకార సభలో మంత్రి అచ్చెన్నాయుడు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు అచ్చెన్నాయుడు, పార్థసారథి, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు

గన్నవరం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): టీడీపీతోనే సహకార సంఘాలు బలోపేతం అవుతాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గన్నవరం ఏబీ కన్వెన్షన్‌లో ఆప్కాబ్ చైర్మన్‌గా టీడీపీ ఏలూరు పార్లమెంట్ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మంత్రి మంత్రి కొలుసు పార్థసారథి, విప్ యార్లగడ్డ వెంకట్రావు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సీటు త్యాగం చేసిన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ న్యాయం చేశారని అచ్చెన్నాయుడు తెలిపారు. గత వైసీపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం లేదని వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించారని అన్నారు. రైతు సంక్షేమం గ్రామీణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆప్కాబ్‌ను మరింత ప్రజా సంబంధమైన సంస్థగా మార్చడానికి గన్ని వీరాంజనేయులు కృషి చేస్తారని తెలిపారు. రైతుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ముందుకు సాగుతోందని మంత్రి కేపీ సారథి అన్నారు. గత ప్రభుత్వం ఎన్నో తప్పులు చేసిందని అయినా వెన్నుపోటు దినాన్ని జరిపిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విమర్శించారు. మంత్రి లోకేశ్ 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వబోతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రావు, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, మాజీ ఎమ్మెల్సీ రాజశేఖర్, రామ్మోహన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి జవహర్, ఏలూరు పార్లమెంట్‌లోని టీడీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన

విద్యాదాత అస్తమయం

(5వ పేజీ తరువాయి)

మధ్యాహ్నానికి చల్లపల్లి తీసుకురానున్నారు. ప్రజల సందర్శనార్థం చల్లపల్లి రాజా హైస్కూల్‌లో భౌతికకాయాన్ని ఉంచి రాత్రికి శివగంగ తీసుకువెళతారు. ఆదివారం ఉదయం శివగంగలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అంకినీడు ప్రసాద్ కుమార్తె అమెరికా నుంచి ఆదివారం ఉదయం శివగంగకు చేరుకుంటారు.

పేదల విద్యాభివృద్ధికి విశేష కృషి : మంత్రి నారా లోకేశ్

రాజా యార్లగడ్డ అంకినీడు ప్రసాద్ బహద్దూర్ మృతి పట్ల రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సంతాపం ప్రకటించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విడుదల చేసిన ఒక సందేశంలో విద్య, రాజకీయ, సామాజిక రంగాలలో అంకినీడు ప్రసాద్ చేసిన విశేష సేవలను కొనియాడారు. చల్లపల్లిలో ఎస్ఆర్‌వైఎస్‌పి జూనియర్ కళాశాల కరస్పాండెంట్‌గా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. జమిందార్ వ్యవస్థలో ప్రజలకు అన్ని విధాల అండగా నిలిచిన చరిత్ర చల్లపల్లి జమీందారు, ఆయన వంశీయులకే సొంతమని పేర్కొన్నారు. మోపిదేవి, శ్రీకాకుళం, పెదకళ్లేపల్లి, యార్లగడ్డ, శివగంగ ప్రాంతాలలో దేవాలయాల అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన మరణం చల్లపల్లి ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఎమ్మెల్యేలు బుద్ధప్రసాద్, యార్లగడ్డ సంతాపం

అంకినీడు ప్రసాద్ మృతిపై అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ప్రగాఢ సంతాపం తెలిపారు. జమిందారు వ్యవస్థలోనూ, ప్రజాస్వామ్య వ్యవస్థలోనూ ప్రజలకు సేవ చేసిన ఘనచరిత్ర చల్లపల్లి జమిందారు వంశీయుల సొంతమన్నారు. అంకినీడు ప్రసాద్ మృతి చల్లపల్లి ప్రాంతానికి తీరనిలోటని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రసాద్ బహద్దూర్ మరణం తమ కుటుంబానికి, సమాజానికి తీరని లోటన్నారు. 2007లో వీరంకిలాకులో తాము ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, 2015లో ఉయ్యూరులో చారిటబుల్ ట్రస్ట్ కార్యకలాపాలను ఆయనే ప్రారంభించారని గుర్తు చేసుకున్నారు. ప్రజాసేవ, నిస్వార్థ సహకారంతో అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కరెంట్ షాక్

(5వ పేజీ తరువాయి)

నుంచి ఆదేశాలు వచ్చాయంటూ స్మార్ట్ మీటర్‌ను బిగించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా సిబ్బందికి చెప్పలేదు. పోనీలే మీటర్ మార్చారని సరిపెట్టుకుంటే, ప్రతి నెలా కనిష్ఠంగా రూ.5 వేల నుంచి గరిష్ఠంగా రూ.8 వేలు వచ్చే విద్యుత్ బిల్లు జూన్‌లో రికార్డు స్థాయిలో రూ.1.16 లక్షలు వచ్చిందని పారిశ్రామిక వేత్తలు చెబుతున్నారు. దీనిపై అదానీ సిబ్బందిని ప్రశ్నించగా, కెపాసిటర్ కనెక్ట్ ఉందని, వెంటనే దానిని మార్చుకోవాలని చెబుతున్నారు. ఈ పనిని అదానీ సిబ్బంది ముందే చేయాలి. అలా చేయకుండా బిల్లు వచ్చిన తర్వాత తీరిగ్గా చెబుతున్నారు. కెపాసిటీర్‌ను తొలగించినా రీడింగ్‌లో తేడా కనిపించ్లేదని ఓ పారిశ్రామికవేత్త గమనించారు. దీంతో మీటరు రీడింగ్‌ను తీస్తుండగా, రోజుకు 20 యూనిట్ల పైనే తిరుగుతోందని ఆయన చెబుతున్నారు. ఈ లెక్కన చూసినా నెలవారీ బిల్లు అసాధారణంగా వచ్చే అవకాశం ఉందనేది ఆయన మాట. ఇలా కానూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో యూనిట్లు ఏర్పాటుచేసిన వారంతా ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ బిల్లులు ఈ స్థాయిలో వస్తే తాము యూనిట్లను నిర్వహించలేమని, తామేం పాపం చేశామో అర్థం కావట్లేదని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.


వేదికపైన హరిహర వీరమల్లు చిత్ర దర్శకుడు జ్యోతికృష్ణ, కథానాయకి నిధి అగర్వాల్, మంత్రి కొల్లు రవీంద్ర, ఎస్పీ ఆర్.గంగాధరరావు

మచిలీపట్నానికి పూర్వ వైభవం తీసుకొస్తాం

● మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): మచిలీపట్నాన్ని ఫ్రెంచ్, డచ్‌వారు పరిపాలించారని, స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రే కాకుండా ఎంతో చారిత్రక వైభవం నగరానికి ఉందని, ఆ పూర్వ వైభవాన్ని తిరిగి ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. రెండో రోజు శుక్రవారం రాత్రి నిర్వహించిన మసులా బీచ్ ఫెస్టివల్ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. హరిహర వీరమల్లు సినిమాలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఎంతో ఉద్వేగంతో నటించారన్నారు. స్వయంగా ఆ చిత్రంలో పవన్ పాట పాడారన్నారు. తెలుగువారు తమ కీర్తిని ఎప్పటికప్పుడు చాటి చెబుతూనే ఉన్నారన్నారు. హరిహర వీరమల్లు దర్శకుడు జ్యోతికృష్ణ, హీరోయిన్ నిత్య అగర్వాల్, ఎస్పీ ఆర్.గంగాధరరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మునిసిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. సినీకళాకారులు ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. కళాకారులను మంత్రి కొల్లు రవీంద్ర సత్కరించారు. యాంకర్ ఉదయభాను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హరిహర వీరమల్లు సినీటీజర్‌ను ప్రదర్శించారు.

ముస్లింలకు ఎంపీ కేశినేని చిన్ని

బక్రీద్ శుభాకాంక్షలు

వన్‌టౌన్, జూన్ 6(ఆంధ్రజ్యోతి): బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం, దానం బక్రీద్ పండగ ఇచ్చే సందేశమని ఆయన పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవునిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించమని సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. తమకున్న దానిలోనే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని తీసుకుని, దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ ఆయన మార్గంలో నడుస్తూ అల్లా ఆశీస్సులు అందుకోవాలని ఆయన సూచించారు. ప్రజలందరినీ అల్లా సుఖశాంతులతో చూడాలని ఎంపీ ఆకాంక్షించారు.

రూ.13,500 కోట్లు

(5వ పేజీ తరువాయి)

చెప్పారు. అలాగే ఈ ఏడాది గృహ రుణాలు, విద్యా రుణాలు రూ.75 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఈ మొత్తాన్ని రూ.100 కోట్లకు పెంచాలని ప్రణాళికలో మార్పులు చేశామన్నారు. కేడీసీసీబీ ప్రస్తుతం రూ.75 కోట్ల లాభాల్లో ఉందని, ఈ లాభాలు రూ.100 కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బంగారం తాకట్టు పెట్టుకుని ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.900 కోట్లు రుణాలుగా ఇవ్వాలనే ప్రతిపాదన ఉండగా, ఈ మొత్తాన్ని రూ.1500 కోట్లకు పెంచుతున్నామన్నారు. బ్యాంకులో డిపాజిట్లు రూ.3,200 కోట్లు ఉన్నాయని, వాటిని రూ.3,500 కోట్లకు పెంచేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పీఏసీఎస్‌లు కంప్యూటరీకరణ చేసిన నేపథ్యంలో రైతులకు పీఏసీఎస్‌ల ద్వారా ఫోన్‌పే సౌకర్యం త్వరలో కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగులకు ఇప్పటి వరకు రూ.5లక్షల మేర బీమా సౌకర్యం ఉండగా, ఈ మొత్తాన్ని రూ.10 లక్షలకు పెంచుతామన్నారు. ఈ నెలాఖరు నాటికి కేడీసీసీబీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు. కేడీసీసీబీ పాలకవర్గ సభ్యుల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చిస్తానని చెప్పారు. కేడీసీసీబీని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని వివరించారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 540

మర్యాదపూర్వక కలయిక

హనుమాన్‌జంక్షన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆలపాటి సురేశ్‌కుమార్‌ను జంక్షన్ కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా గురువారం రాత్రి విజయవాడలో కలిశారు. కూటమి నాయకులు చలమలశెట్టి రమేశ్ బాబు, వేమూరి శ్రీనివాసరావు, గరికపాటి నాగేశ్వరరావు, వడ్డి వాసవీ, ఆలపాటి జగదీష్, వడ్డి వెంకటరామారావు, చంద్రశేఖర్ తదితరులు స్వామి వారి చిత్రపటం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



ఆలపాటితో ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా నియమితులైన రాయపాటి శైలజలను కలిసి సత్కరించి అభయాంజనేయస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

కళ్లు వైర్లు కమ్ముతున్నాయి!

- విద్యుత్ స్తంభాలను ఆక్రమించిన కేబుల్, ఇంటర్నెట్ వైర్లు
- ఏప్రమాదం జరుగుతుందోనని స్థానికుల ఆందోళన
- చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి

(కానూరు- ఆంధ్రజ్యోతి)

తాడిగడప మున్సిపల్ పరిధి కానూరు గ్రామంలోని విద్యుత్ స్తంభాలను కేబుల్, ఇంటర్నెట్ వైర్లు ఆక్రమించాయి. నిర్వాహకులు ఈవైర్లను విద్యుత్ స్తంభాలకు ఇష్టారాజ్యంగా చుట్టి వదిలేయడంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈకేబుల్ వైర్లు కూడా విద్యుత్ వైర్లకు సమీపంలో ఉండటంతో ప్రమాదం పొంచిఉందని ప్రజలు అంటున్నారు. పక్కాప్రణాళికతో అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. విద్యుత్ స్తంభాలకు అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన కేబుల్ వైర్ల వల్ల ప్రమాదం పొంచి ఉండటంతో పాటు కానూరు గ్రామం సుందరీకరణ కూడా తగ్గుతుందని ప్రజలు అంటున్నారు.



కానూరు మెయిన్‌రోడ్డులో విద్యుత్తు స్తంభాలకు చుట్టిన కేబుల్, ఇంటర్నెట్ వైర్లు

ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైతులకు చేరువగా సహకార సేవలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం శ్రమించి పంటలు పండించే రైతులకు అవసరాన్ని గుర్తెరిగి సహకార సంఘాల సేవలను చేరువ చేయాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం సూచించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ రఘురాంను ఏపీ పీఏసీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి జ్ఞాపికతో సత్కరించారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ రైతుల అవసరాలను సమయానుకూలంగా గుర్తించి సహకారసంఘాల ఉద్యోగులు సేవలు అందించాలని, సమస్యలెదురైతే తనకు తెలియజేయాలని నాయకులకు కేడీసీసీ చైర్మన్ రఘురాం దిశానిర్దేశం చేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ పీఏసీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొల్లినేని రఘురాం, కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి వీరపనేని రాజేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్. నరసింహారావు, కోశాధికారి కొండలశర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కేడీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నెట్టెం రఘురాంను సత్కరిస్తున్న సహకార సంఘ ఉద్యోగులు

ప్రభుత్వాసుపత్రికి ఇన్వెర్టర్ వితరణ

ఉయ్యూరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల ఆపరేషన్ థియేటర్‌కు కోస్టల్ బ్యాంక్ సామాజిక బాధ్యతగా ఇన్వెర్టర్‌ను శుక్రవారం వితరణగా అందజేశారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు వైద్యసేవలకు ఆటంకం కలుగుతున్న పరిస్థితుల్లో కోస్టల్ బ్యాంక్ సామాజిక బాధ్యతగా ఇన్వర్టర్ అందజేయడం అభినందనీయమని హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మండవ జయదేవ్ అన్నారు. ఇన్వర్టర్ ద్వారా అత్యవసర శస్త్రచికిత్సలు, డెలివరీలు, క్రిటికల్ కేసులు నిరాఘాతంగా కొన సాగుయన్నారు. క్లస్టర్ హెడ్ తాటి రామకృష్ణ, బ్యాంక్ మేనేజర్ నాగశివకృష్ణ, హాస్పిటల్ సూపరింటెండెంట్ స్ఫూర్తి, వైద్య అధికారి రోహిణీ, ఫార్మసీ అధికారి మహీధర్ బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఇన్వెర్టర్ అందజేస్తున్న కోస్టల్ బ్యాంకు అధికారులు

ఆప్కాబ్ ద్వారా రైతు సేవలు విస్తృతం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఆప్కాబ్ ద్వారా రైతులకు సాంకేతికతో కూడిన సేవలను విస్తృతం చేస్తామని చైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారని ఎన్ఎస్ ఎల్పీ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ తెలిపారు. గన్నవరం ఏబీ కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ వీరాంజనేయులును పుష్పగుచ్ఛంతో సత్కరించారు.

లక్ష గులాబీలతో అర్చన

ఉయ్యూరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : గండిగుంట అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణం షిర్డీ సాయిబాబా మందిరంలో జేష్ట మాస ఏకాదశి పురస్కరించుకుని శుక్రవారం బాబాకు లక్ష గులాబీల అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చనలు, భజనలు, అభిషేకాలు చేశారు. ప్రభుచరణ్, అన్నే నరసింహారావు, వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యలో భక్తులకు పెద్దెయెత్తున అన్నసమారాధన చేశారు. ఆలయ కమిటీ సేవలందించారు. ఉయ్యూరు, గండిగుంట, పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేశారు.

4 కేంద్రాల్లో డీఎస్సీ - 2025

కానూరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా శుక్రవారం మెగా డీఎస్సీ- 2025 కానూరులోని నాలుగు కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైనాయి. కానూరులోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ, ఆయాన్ డిజిటల్ జోన్ ఐడీజడ్, ప్రసాద్ వీ పొట్లూరి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కానూరు డొంకరోడ్డులోని శ్రీవిజయదుర్గా ఐటీ ఇన్ఫో సొల్యూషన్స్ కేంద్రాల్లో డీఎస్సీ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహించారు. అభ్యర్థులను తనిఖీలు నిర్వహించి పరీక్షా కేంద్రాలకు అనుమతించారు. ఎలక్ట్రానిక్ వస్తువులతో సహా అభ్యర్థులు ఎలాంటి వస్తువులను పరీక్షా కేంద్రాలకు అనుమతించలేదు.

భక్తురాలిని కొట్టిన ముగ్గురిపై కేసు

విద్యాధరపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన గన్నవరానికి చెందిన మహిళను ముగ్గురు కొట్టినట్టు శుక్రవారం వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. గన్నవరం దావాజీగూడెంకు చెందిన షైనం ఫాతిమా కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం కనక దుర్గమ్మ దర్శనానికి వచ్చింది. కనకదుర్గానగర్ లోని దర్గా ఎదురుగా ఉన్న ఓ దుకాణం వద్దకు వెళ్లి టెంకాయతో పాటు పసుపు, కుంకుమ కూడా ఇవ్వమని ఫాతిమా అడిగింది. అందుకు ఆ యువతి ఎక్కువ రేటు చెప్పటంతో వారిరివురూ ఘర్షణ పడ్డారు. ఆ షాపు వద్ద ఉన్న ఆ యువతి భర్త, మరో షాపులో ఉన్న మరొక వ్యక్తి ముగ్గురు కలిసి ఫాతిమాపై దాడి చేశారు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వంగలపాటి ఆశా, వంగలపాటి ఆనంద్, షేక్ మౌలాలి తనను కొట్టినట్టు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు ఆ ముగ్గురిపై కేసు నమోదు చేశారు.

చురుగ్గా జనాభా పాలసీ సర్వే

హనుమాన్‌జంక్షన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం దిశా నిర్దేశం చేసిన జనాభా నిర్వహణ పాలసీపై మండలంలో చేపట్టిన సర్వే చురుగ్గా సాగుతున్నట్లు బాపులపాడు మండల పరిషత్ ఏవో త్రినాథ్‌రావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గురువారం నుంచి సచివాలయం సిబ్బంది ప్రతి కుటుంబం నుంచి అభిప్రాయ సేకరణ తీసుకుంటున్నారని తెలి పారు. ఇప్పటి వరకు 400 కుటుంబాలు నుంచి అభిప్రాయసేకరణ నిర్వహించినట్లు తెలి పారు. ఈ నెల 20 వరకు సర్వే సాగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం తమ అభిప్రాయం తెలిపి సచివాలయ సిబ్బందికి సహకరించాలని ఏవో త్రినాథరావు విజ్ఞప్తి చేశారు.

యోగా, వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు

ఉయ్యూరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : యోగాంధ్ర మాసోత్సవం పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం 18-35 సంవత్సరాల వయస్సు లోపు వారికి యోగా క్విజ్, యోగా వ్యాసరచన, నినాదాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విజేతలను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. యోగా గురువు జి.కృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ ఈవీ శ్రీధర్‌రావు తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

జెడ్పీ సీఈవో కన్నమనాయుడు

కంకిపాడు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఆస్తుల కోసం తోడబుట్టిన వారే కొట్టుకుంటున్న ఈ కాలంలో జెడ్పీ పాఠశాల నిర్మాణానికి అవసరమైన సమారు రూ. 2 కోట్ల విలువైన స్థలాన్ని దానంగా ఇవ్వడం హర్షణీయమని జిల్లా జెడ్పీ సీఈవో కన్నమనాయుడు అన్నారు. మండలంలోని ఉప్పలూరులో జిల్లా పరిషత్ పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని, స్థల దస్తావేజులను గ్రామపెద్దలు అన్నే పద్మనాభరావు, ఉషారాణి దంపతులు శుక్రవారం ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా కన్నమనాయుడు మాట్లాడుతూ, భూముల విలువ ఆకాశాన్ని అంటాయన్నారు. ఎక్కడ చూసినా భూ తగాదాలే అన్నారు. అన్నద మ్ములే శత్రువులై కొట్లాడుకుంటున్నారని, అటువంటి ఈ తరుణంలో సుమారు రూ. 2 కోట్ల విలువైన 50 సెంట్ల భూమిని జిల్లా పరిషత్ పాఠశాల నిర్మాణానికి దానంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇంకా గ్రామాల్లో దాతృత్వం మిగిలి ఉందని పద్మనాభరావు నిరూపించారని కొనియాడారు. ఏఎంసీ చైర్మన్ అన్నే ధనయ్య మాట్లాడుతూ, గ్రామంలో అనేక మంది దాతలను సంప్రదించగా అన్నే పద్మనాభరావు ముం దుకురావడం హర్షణీయమన్నారు. ఇటువంటి దాతల దాతృత్వం ఉన్నంత కాలం గ్రామాలు అభివృద్ధి చెందు తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ బాకి బాబు, ఎంఈవో ప్రసాద్, సర్పంచ్ లాం సోనియా, ఎంపీటీసీ లాం పార్వతి, చలసాని రాధాకృష్ణమూర్తి, మద్దాలి రామచంద్రరావు, నెరుసు సతీష్, కొణతం సుబ్రహ్మణ్యం, పడవల మధుసూదనరావు, శనగశెట్టి సత్యకృష్ణ ప్రసాద్, లాం సురేష్, లాం ఏసుపాదం, జయరామ్ పాల్గొన్నారు.



పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని జెడ్పీ సీఈవోకు వితరణగా ఇస్తున్న దాత అన్నే పద్మనాభరావు, ఉషారాణి దంపతులు

రీ వెరిఫికేషన్‌తో మారిన టెన్త్ ఫలితాలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి మూల్యాంకనలో తప్పులు రీవెరిఫికేషన్‌తో బయటపడుతున్నాయి. తప్పిన విద్యార్థులు పాసవుతుండటంతో పాటు మార్కుల్లో భారీ వ్యత్యాసాలు బయటపడ్డాయి. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో వీరవల్లికి చెందిన దిమ్మిట జయశ్రీ అన్ని సబ్జెక్టలలోను 90పైగా మార్కులు సాధించి గణితంలో (24 మార్కులు) ఫెయిల్ అయ్యింది. రీ వెరిఫి కేషన్‌కు దరఖాస్తు చేయగా గణితంలో 93మార్కులు రావడం తో ఫలితం మారి పాసైంది. డి.జయశ్రీ సోషల్‌లో 29 మార్కులతో ఫెయిల్ అవ్వగా రీవెరిఫికేషన్‌లో 35మార్కులతో పాసైంది. జి. శ్రావ్యశ్రీ సోషల్ మార్కులకు రీవెరిఫికేషన్ దరఖాస్తు చేయగా గతంలో 97 మార్కులు రాగా ఇప్పుడు 99 మార్కులు సాధించడంతో మండల స్థాయిలో 591 మార్కులు సాధించి ప్రథమస్థానం కైవసం చేసుకుంది. గ్రామీణ ప్రాంతమైన వీరవల్లిలోని వాణివిద్యానికేతన్ విద్యార్థులైన వీరిని ప్రిన్సిపాల్ నందిగం రవికుమార్ అభినందించారు.



ఆశాజ్యోతి దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలకు విరాళం అందిస్తున్న హెచ్‌సీఎల్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వెంకటరమణ

ఆశాజ్యోతి ఆశ్రమ పాఠశాలకు రూ.10లక్షల విరాళం

హనుమాన్‌జంక్షన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఆశాజ్యోతి దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలకు ప్రముఖ ఐటీ సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ సముద్రాల వెంకటరమణ రూ.10 లక్షలు విరాళం అందజేశారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ ట్రస్టీ పుట్టగుంట సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో వెంకటరమణ తన జన్మదినం పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఆశాజ్యోతి పాఠశాలను శుక్రవారం సందర్శించారు. కుటుంబ సభ్యులంతా ఆశ్రమ విద్యార్థులకు భోజనాలు వడ్డించి వారితో గడపారు. ఈ సందర్భంగా పుట్టగుంట సతీష్ కుమార్, ఆశాజ్యోతి నిర్వాహకురాలు మాధవీలత, వెంకటస్వామి తదితరులు వెంకట రమణను సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా హాస్పిటల్ డైరక్టర్ కామినేని అచ్యుతబాబు, నందిగం స్వామి పాల్గొన్నారు.

వైభవంగా కోదండరామస్వామి శాంతికల్యాణం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : కాకులపాడులోని పురాతన సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం శాంతి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనివాస్ పర్య వేక్షణలో వేదమంత్రోచ్చారణల మధ్య చలసాని పూర్ణబ్రహ్మయ్య దంపతులు, కలపాల కృష్ణమూర్తి దంపతులు వార్షిక శాంతి కల్యాణం నిర్వహించారు. వేలాదిగా పాల్గొన్న భక్తుల రామనామస్మరణలతో ఆలయ ప్రాగణం మార్మో గింది. మేళతాళాల మధ్య గరుడవాహనంపై స్వామి వారు గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలోని మహిళలు మంగళహారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. తదనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. వీరపనేని రాజేశ్వరరావు, రాజా, చలసాని శ్రీనివాస్, సూరపనేని రంగారావు, యలమంచలి శ్రీరామచంద్రమూర్తి, గొంది శరత్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



శాంతికల్యాణంలో చలసాని పూర్ణబ్రహ్మయ్య, కలపాల కృష్ణమూర్తి దంపతులు

క్రమశిక్షణ, కృషితో ఉన్నతస్థాయికి చేరుకోవాలి

మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : కృషి, పట్టుదల, క్రమశిక్షణతో విద్యనభసించి ఉన్నతస్థాయికి చేరుకుని పేరు ప్రఖ్యాతులు గడించాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఉయ్యూరు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఎ.కృష్ణమోహన్ మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచి గ్రంథాలయాలను ఉపయోగించుకుని విజ్ఞానం సంపాదించుకోవాలన్నారు. గ్రంథాలయ సంస్థ సంయుక్త కార్యదర్శి వి.రవి కుమార్, ఉయ్యూరు సీఐ టీవీవీ రామారావు, హోప్ హాస్పిటల్ అధినేత జాన్ డేవిడ్, వార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మి, చిందా కుటుంబరాజు, డి. కిషోర్ పాల్గొన్నారు.

కంకిపాడు : వేసవి సెలవల్లో విద్యార్థులు ఒక చోట కుర్చొని ఆటపాటలు ఆడుకునేందుకు, చదువుకునేందుకు అనువైన ప్రాంతం గ్రంథాలయమని ఉపాధ్యాయులు ఎం. మల్లేశ్వరరావు అన్నారు. స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆయన పాల్గొని ప్రతిభ కనబర్చిన చిన్నారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జాన్సన్, లక్ష్మీ, ప్రముఖ న్యాయవాది కృష్ణ, కె. రాంబాబు, టి. శేషు బాబు, గ్రంథాలయాధికారి సీహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్ : స్థానిక బాపులపాడు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిసాయి. గ్రంథాలయాధికారి ఎస్ చిన్నరాజు శిక్షణా శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : గ్రంథాలయాల్లో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా నైపుణ్యాన్ని మెరుగుపరచుకుని అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ పిల్లా అనిత, మండాది రవీంద్ర, పిల్లా రామారావు విద్యార్థులకు సూచించారు.వీరవల్లి గ్రంథాలయాధికారి స్వర్ణలతాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో పా ల్గొన్నారు. శివ, వరుణ్, ఉదయశ్రీ, వాణి పాల్గొన్నారు.

ఉంగుటూరు : పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించి, విజ్ఞానాభివృద్ధికి దోహదపడే గ్రంథాలయాల సేవలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో)-2 జె.సాంబశివరావు అన్నారు. మండలంలోని ఉంగుటూరు, మానికొండ, తేలప్రోలు, ఆత్కూరు గ్రంథాలయాల్లో గత 38రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాలు గురువారంతో ముగిశాయి. శుక్రవారం ఆయా గ్రంథాలయాల్లో ముగింపు సభలు నిర్వహించి వివిధ పోటీల్లో విజేతలకు ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్లు యు.చంద్రశేఖర్, ఎల్.హరికృష్ణ, బి.శ్రీనివాసరావు, బీవీ కృష్ణారావు పాల్గొన్నారు.




ఉయ్యూరు గ్రంథాలయంలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న వైవీబీ రాజేంద్రప్రసాద్.. కంకిపాడులో..




ఉంగుటూరు గ్రంథాలయంలో.. వీరవల్లిలో..

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

WANTED

» Quantity and Billing Engineers Required for Civil Construction works. For more Details Please Contact Cell No.73311 37909
AJB- 235324

» VJA, MG రోడ్‌లోని సుదర్శన్ పైలాం పైపుడ్ & హార్డ్‌వేర్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ & బాయ్స్ కావలెను. విద్యార్హత: ఇంటర్, 28 సం.లలోపు. ఉ.11.30 ని.ల తరువాత ఫోన్ చేయగలరు. ✆ 98481 12675
AJB- 235121

» WANTED COUNSELLORS: Maths, Physics, Chemistry. Qualification:- BSc/MSc, Salary:-12000/-. Phone no:- 99591 41792, 91827 60053
AJB- 235431

» విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ బాయ్స్, సివిల్ ఇంజనీర్ (0–2 Yrs Experience), ఎలక్ట్రీషియన్, వెల్డర్, ఆకర్షణీయమైన జీతం. ✆ 72888 85598
AJB- 257

» కేసరపల్లి, కొత్తూరు తాడేపల్లి & VJA సిటీలో అన్ని చోట్ల పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, ఒంటరి వారికి వసతి, సంప్ర:96423 13999, 92472 71222
AJB- 125

» కంకిపాడులోని ఫైనాన్స్ & ప్రాపర్టీస్ సంస్థలో పనిచేయుటకు రిలేషన్ షిప్ మేనేజర్స్‌గా మహిళా అభ్యర్థులు కావలెను. ✆ 83677 63558
AJB- 510

» సాయి టాలెంట్ స్కూల్ రామవరప్పాడు, సింగ్ నగర్, సత్యనారాయణపురం బ్రాంచ్‌లకు నర్సరీ నుండి టెన్త్ క్లాస్ వరకు అన్ని సబ్జెక్టులకు లేడీ టీచర్స్ కావలెను. ✆ 92912 94795 / 95336 64444
AJB- 518

» విజయవాడలోని ప్రముఖ రియల్‌ఎస్టేట్ కన్సల్టెంట్స్ వారికి టెలికాలర్ (Female) కావలెను. జీతం + కమీషన్ కలదు. సంప్రదించండి: ✆ 90140 31259
AJB- 258

» తేజ వీల్ ఎలైన్‌మెంట్ వర్క్‌షాపు నందు పనిచేయుటకు హెల్పర్స్ కావలెను. జీతం : 12000/-, సంప్రదించండి సెల్ : 70953 00583.
AJG-2267

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235502

TO-LET

» విజయవాడ - హైదరాబాద్ NH-65 రోడ్డు మూలపాడు (రాజధాని ముఖద్వారం) గ్రామం హైవే North Face బిల్డింగ్ ఆఫీసు/రియల్ ఎస్టేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 93951 77189
AJB- 235119

PLOT FOR SALE

» విజయవాడ, పాత 5వ రూట్, ఐటీఐ కాలేజ్ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ 292 గజాలు గల స్థలం అన్ని సౌకర్యాలతో అమ్మకం. ఫైనల్ రేటు 3 కోట్ల 10 లక్షలు సంప్ర. సెల్ : 93934 75164, 93999 96959
AJB-235118

REAL ESTATE

» బెంజిసర్కిల్‌కి 5 Km దూరంలో CRDA LP No.62/24, 45/24 రెరా గేటెడ్ కమ్యూనిటీ ప్లాట్స్, హౌసెస్, విల్లాలు, బ్యాంక్ లోన్, స్పాట్ రీజి. ✆ 94404 83810, 95531 29369
AJB- 235433

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥290/- ప్రతి అదనపు లైనుకు రూ. 40/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868,
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
అంతిమయాత్ర, వర్థంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240



క్షిప్ర గణపతి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న నందమూరి మోహనకృష్ణ దంపతులకు ప్రసాదం అందజేస్తున్న ఎస్ఎల్‌వీ గ్రూప్ చైర్మన్ పెన్మెత్స శ్రీనివాసరాజు దంపతులు

ఎస్ఎల్‌వీ అమరావతి గ్రాండ్-3లో వైభవంగా క్షిప్ర గణపతి విగ్రహ ప్రతిష్ఠ

గుణదల, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఇన్నర్ రింగ్ రోడ్డు వద్దగల ఎస్ఎల్‌వీ అమరావతి గ్రాండ్-3 నందు క్షిప్ర గణపతి విగ్రహ, ఆలయ శిఖర ప్రతిష్ఠ శుక్రవారం వైభవంగా జరిగిది. ఎస్ఎల్‌వీ గ్రూప్ చైర్మన్ పెన్మత్స శ్రీనివాసరాజు దంపతుల ఆధ్వర్యంలో జరిగిన క్షిప్ర గణపతి విగ్రహ ప్రతిష్ఠలో నందమూరి మోహన కృష్ణ దంపతులు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎస్ఎల్‌వీ సీఈవో, డైరెక్టర్ వేగేశ్న అప్పల నరసింహరాజు (నాని), ఎస్ఎల్‌వీ డైరెక్టర్ ఉప్పలపాటి చైతన్య వర్మ, ఎం.నగేష్, ఏపీఐఐసీ చైర్మన్ ఎం.రాంబాబు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఎస్ఎల్‌వీ గ్రూప్ చైర్మన్ పెన్మత్స శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలన్న ఆలోచనతో ఎస్ఎల్‌వీ అమరావతి గ్రాండ్-3 వద్ద క్షిప్ర గణపతి ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. విగ్రహ ప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ అనంతరం అన్న సంతర్పణ చేశారు.



విమానాశ్రయంలో దుర్గమ్మ చిత్రపటాలను వీక్షిస్తున్న ఈవో శీనానాయక్

విమాన ప్రయాణికులకు దుర్గమ్మ కరుణాకటాక్షాలు

వన్‌టౌన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : విమాన ప్రయాణికులకు దుర్గమ్మ కరుణాకటాక్షాలు అందుబాటులో ఉండేలా విజయవాడ విమానాశ్రయంలో ఏర్పాట్లు చేస్తామని దుర్గగుడి ఈవో వి.కె.శీనానాయక్ అన్నారు. ఎరైవల్, డిపార్చర్ బ్లాక్‌ల వద్ద ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ ప్రత్యేక చిత్రపటం, కౌంటర్‌ను శుక్రవారం సందర్శించారు. గతంలో ప్రతి శుక్రవారం అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో పూజలు జరిపే వారని, నాలుగైదు సంవత్సరాలుగా అందుబాటులో లేవని విమానాశ్రయం సిబ్బంది ఈవో శీనా నాయక్‌కు వివరించారు. కనకదుర్గమ్మ ఆశీస్సులు అందరికీ అందేలా పూర్వం మాదిరిగా ఎయిర్ పోర్టులో ఏర్పాటు చేస్తానని ఈవో శ్రీనానాయక్ తెలిపారు. త్వరలో అధునాతన కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కోటేశ్వరరావును ఆదేశించారు.



బాలకార్మిక నిర్మూలనపై వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ఐక్య కృషి

కలెక్టరేట్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపైనా వుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టరేట్‌లోని చాంబర్‌లో శుక్రవారం కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్‌రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (సీఆర్ఏఎఫ్) ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై రూపొందించిన వాల్ పోస్టరును లక్ష్మీశ ఆవిష్కరించారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బాలకార్మిక వ్యతిరేక మాసం సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాల కార్మికులను గుర్తించాలన్నారు. బాల కార్మికులు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే ఫోన్ నెం.100, 1098, 1800 102 7222 టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఉప కార్మిక కమిషనర్ సిహెచ్.ఆశారాణి, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.రాజేశ్వరరావు, వాసవ్య మహిళా మండలి డాక్టర్ వి.కీర్తి, సీఆర్ఏఎఫ్ ప్రతినిధి ప్రభాకర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ సభ్యులు ఎ.రమేష్, సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వేదికపై మాజీ మంత్రి వడ్డే తదితరులు

ఆపరేషన్ బుడమేరు అమలు కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష 14న

వన్‌టౌన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని కోరుతూ సీపీఐ ఎన్టీఆర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈనెల 14న నిరసన దీక్ష చేపట్టాలని శుక్రవారం గాంధీనగర్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో నిర్ణయించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, విశ్రాంత ఇరిగేషన్ ఇంజనీర్ కంభంపాటి పాపారావు, ఐఎఫ్‌టీయు నాయకుడు ప్రసాద్, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్ ముఖ్య వక్తలుగా పాల్గొన్నారు. తక్షణం ఆపరేషన్ బుడమేరును అమలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ ఎనిమిది నెలల క్రితం బుడమేరు వరదల వల్ల చోటు చేసుకున్న పరిణామాలను గుర్తు చేశారు. విశ్రాంత ఇరిగేషన్ అధికారి కంభంపాటి పాపారావు మాట్లాడుతూ బుడమేరు సమస్యకు పరిష్కారం చూపకపోతే ప్రతిఏటా నగరానికి ముప్పు తప్పదన్నారు. వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ పైభాగాన అవసరమైన జలాశయాలను నిర్మించి వరద ముంపును కొంతమేరకు తగ్గించవచ్చన్నారు. దోనేపూడి శంకర్ మాట్లాడుతూ, ఎనికేపాడు నుంచి సముద్రం వరకు బుడమేరు కాలువపై ఉన్న ఆక్రమణలు తొలగించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గాభవాని, ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రాధాన్యతాక్రమంలో రైతుల అర్జీల పరిష్కారం

కలెక్టరేట్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : అసైన్డ్ భూములపై రైతుల నుంచి అర్జీలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని సీఆర్‌డీఏ అదనపు కమిషనర్ జి.సాయి సూర్యప్రవీణ్‌చంద్ తెలిపారు. రాజధాని అమరావతిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. అసైన్డ్ భూముల సమస్యలకు సంబంధించి, రిటర్నబుల్ ప్లాట్ల వీధి పోటు సమస్యల గురించి రాజధాని ప్రాంతవాసులు అర్జీలను అందజేశారు. వీధి పోటు అర్జీలను సీఆర్‌డీఏ ప్లానింగ్ విభాగానికి పంపించి పరిష్కరిస్తామన్నారు. సీఆర్‌డీఏలోని వివిధ విభాగాల అధికారులు హాజరై అధిక శాతం ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు బి.సాయి శ్రీనివాస నాయక్, ఎం.శేషిరెడ్డి, కె.ఎస్.భాగ్యరేఖ, పి.పద్మావతి, ఏజీ చిన్నికృష్ణ, కె.స్వర్ణమేరీ, జి.భీమారావు, సీఆర్‌డీఏ డీసీడీఓ బొర్రా శ్రీనివాసరావు, తహసీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విశ్వాసానికి ప్రతీక బక్రీద్



(ఆంధ్రజ్యోతి- విజయవాడ) : ముస్లింలకు అత్యంత ముఖ్యమైన బక్రీద్ (ఈద్-అల్- అజ్హా)ను త్యాగానికి, విశ్వాసానికి, దైవభక్తికి ప్రతీకగా పేర్కొంటారు. ఇస్లామిక్ క్యాలెండర్‌లో 12వ నెలైన జుల్-హిజ్జాలో పదో రోజున, రంజాన్ పండుగ పూర్తైన 70 రోజులకు బక్రీద్‌ను జరుపుకుంటారు. బక్రీద్ పండుగతోనే హజ్ యాత్ర కూడా ముగుస్తుంది. జూన్ 7న బక్రీద్ సందర్భంగా ప్రత్యేక కథనం.

బక్రీద్ పరమార్థం..

ప్రవక్త ఇబ్రహీం(అలైహిస్సలాం) తన కుమారుడైన ఇస్మాయిల్‌ను అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం బలి ఇవ్వడానికి సిద్ధమవుతాడు. కానీ అల్లాహ్ ప్రవక్త విశ్వాసాన్ని పరీక్షించి, చివరి క్షణంలో ఇస్మాయిల్‌కు బదులుగా ఒక పొట్టేలును బలిగా ఇవ్వమని కోరుతాడు. ఈ సంఘటన భక్తికి, విశ్వాసానికి ప్రతీకగా ముస్లిం సోదరులు నమ్ముతారు. ఈ సంఘటనను స్మరించుకోవడానికి బక్రీద్ పండగను జరుపుకుంటారు. బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే జంతువు అని, ఈద్ అంటే పండుగ అని అర్థం ఉన్నాయి. జంతువును ఖుర్బానీ (దానం) ఇచ్చే పండుగ కావడంతో దీనిని ఈదుల్ ఖుర్బానీ అని కూడా పిలుస్తారు. త్యాగ నిరతిని కలిగి ఉండడం, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవతను చూపాలన్నదే బక్రీద్ పండుగలోని ప్రధాన పరమార్థం. బక్రీద్ త్యాగం, నిస్వార్థం, దైవభక్తికి ప్రతీకగా నిలుస్తుంది. సమాజంలో ఐక్యత, దయ, పరుల పట్ల ఉపకార భావనను ప్రోత్సహించేలా చేస్తుంది. బక్రీద్ పండగ రోజు పేదలకు దానం చేయడం ద్వారా సమా జంలో సామాజిక న్యాయానికి దోహదపడుతుంది.

హజ్ యాత్రతో సంబంధం

బక్రీద్ పండుగ, హజ్ యాత్ర ముగింపు ఒకే రోజు జరుపుకుంటారు. హజ్ యాత్ర చేసే వారు మక్కాలో కాబా చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ప్రపంచంలోని ముస్లింలు హజ్ యాత్రికులతో సమానంగా ప్రార్థనలు చేస్తారు. బక్రీద్ అల్లాహ్‌పై ముస్లింలకున్న నమ్మకాన్ని మరింత దృఢపరుస్తుందని విశ్వసిస్తారు.


దానం చేయడం కోసమే..

బక్రీద్ రోజు మేకలు, గొర్రెలు, ఒంటెలను బలివ్వడంతో పాటు మాంసాన్ని మూడు భాగాలుగా చేస్తారు. ఇందులో ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు ఇవ్వగా, మూడో భాగాన్ని కుటుంబ సభ్యులు ఆహారంగా తీసుకుంటారు. ఈ ఆచారాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు పాటిస్తారు. త్యాగం, దానం, ధర్మం, సామాజిక సమతుల్యతకు ప్రతీకగా బక్రీద్‌ను భావిస్తారు. బక్రీద్ రోజు 'ఈద్ నమాజ్' నిర్వహిస్తారు. మటన్ బిర్యానీ, షీర్ కుర్మా వంటి ప్రత్యేక వంటకాలు తయారు చేసి బంధువులు, ఇరుగుపొరుగుతో కలిసి ఆనందంగా పండగ చేసుకుంటారు.

ఈర్ష్యా, ద్వేషాలను త్యాగం చేయాలి



బక్రీద్ అంటే ఈర్ష్య, ద్వేషాలను త్యాగం చేయడమే. ఖుర్బానీ ఇచ్చే జంతువు రక్తం లేదా మాంసం అల్లాహ్‌కు అవసరం లేదు. అందుకే బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా చూస్తాం. అమితంగా ఇష్టమైన వాటిని త్యాగం చేయాలని హజ్రత్ ఇబ్రహీం ప్రవక్తకు అల్లాహ్ ఆదేశిస్తే తన ప్రాణానికి ప్రాణమైన సొంత కొడుకునే త్యాగం చేయడానికి సిద్ధం అవుతాడు. అల్లాహ్ పెట్టిన పరీక్షలో తండ్రీకొడుకులిద్దరూ దీవెనలు పొందుతారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏం త్యాగం చేయాలో మా మనస్సులకు బాగా తెలుసు. జంతువు ఖుర్బానీ కేవలం ప్రవక్త ఇబ్రహీం ఆచరణ మాత్రమే. నిజమైన త్యాగమంటే ఏంటనేది ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి. **- ముఫ్తీ, మత పెద్ద**



ప్రత్యేక నమాజ్ వేళలు

బక్రీద్ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ముస్లిం సోదరులు ఉదయం నుంచే అధిక సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొంటారు. విజయవాడ నగరంలోని పలు మసీదుల్లో నమాజ్ వేళలు ఇలా ఉన్నాయి. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఉదయం 7 గంటలకు నమాజ్ ప్రారంభమవుతుంది. సనత్‌నగర్ అక్బర్ సహాబ్ గోడౌన్ మసీదులో ఉదయం 6.10 గంటలకు, పంటకాలువ రోడ్ మసీదులో ఉదయం 6.30 గంటలకు, భవానీపురం మదర్సా జామియా మసీదులో ఉదయం 6 గంటలు, శాంతినగర్, సింగ్‌నగర్ ఆమినాహ్ మసీదులో ఉదయం 6.15 గంటలకు, పంజాసెంటర్ మసీదులో ఉదయం 7 గంటలకు బక్రీద్ ప్రార్థనలు మొదలవుతాయి.



కూచిపూడిలో యోగాంధ్రలో పాల్గొన్న కళాకారులతో కలెక్టర్ డీకే బాలాజీ



ఎన్టీటీపీఎస్‌లో యోగాసనాలు వేస్తున్న ఎస్పీఎఫ్ డీజీ త్రివిక్రమ వర్మ

యోగాను జీవనంలో భాగం చేసుకోవాలి

కూచిపూడి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : యోగాను ప్రతి ఒక్కరూ జీవన ంలో భాగం చేసుకోవాలని కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు. యోగాంధ్ర-2025లో భాగంగా కూచిపూడి జిమ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం నిర్వహించిన యోగా కార్యక్రమంలో డీకే బాలాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యోగాతో ఒత్తిడిని జయించటంతోపాటు శరీర బరువు అదుపులో ఉంటుందని తెలిపారు. మంచి నిద్ర, చురుకుదనం, వృత్తిపరమైన నిర్ణయాలు వేగంగా తీసుకోవటం, ఒత్తిడిని జయించటం యోగాతో సాధ్యమవుతాయన్నారు. పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. యోగా శిక్షకులు రెబ్బా పోతన శాస్త్రి ఆసనాలు వేసే విధానాన్ని వివరించారు. సామూహిక యోగాసనాలు వేయించి ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ గ్రహీత, వేదాంతం రాధేశ్యామ్ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యాంశాలను ఈ సందర్భంగా ప్రదర్శించారు. అంతకుముందుగా అతిథులు జ్యోతి వెలిగించి చేసి సభా కార్యక్రమాలను ప్రారంభించారు. కలెక్టర్ సతీమణి వి.ఎన్.పృథ్వీ కల్యాణి, జేసీ గీతాంజలి శర్మ, ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు, డీఆర్వో చంద్రశేఖర్‌రావు, ఆర్డీవో హెలా షారోన్, లింగమనేని రామలింగేశ్వరరావు, ఎంపీడీవో జె.విమాదేవి, తహసీల్దార్ మస్తాన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



బీఆర్టీఎస్ రోడ్డులో యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

ఒత్తిడి రహిత జీవితానికి యోగా

● కలెక్టర్ లక్ష్మీశ

సత్యనారాయణపురం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ఒత్తిడి రహిత జీవితానికి యోగా ఉపయోగపడుతుందని, అనేక రుగ్మతల నుంచి యోగా రక్షణ కల్పిస్తుందని కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. బీఆర్‌టిఎస్‌రోడ్డు యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, నగరపాలకసంస్థ, బార్ అసోసియేషన్ భాగస్వామ్యంతో శుక్రవారం లాయర్‌లతో థీమ్ యోగా కార్యక్రమం జరిగింది. కలెక్టర్ లాయర్లతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కావూరి చైతన్య, బెజవాడ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏకే. బాషా, సెక్రటరీ వి.రంగారావు, జున్ను శ్రీధర్, పి.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా.ఎం.సుహాసిని, ఆయుష్ అధికారులు డాక్టర్ వి.రాణి, డాక్టర్ రత్నప్రియదర్శిని అధికారులు పాల్గొన్నారు.

ఎన్టీటీపీఎస్‌లో ఏపీ ఎస్పీఎఫ్ యోగా

ఇబ్రహీంపట్నం, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): యోగా వల్ల శారీరక, మానసిక, సామాజిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలుగుతాయని ఏపీఎస్పీఎఫ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సీఎం త్రివిక్రమవర్మ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల సందర్భంగా ఏపీ ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్టీటీపీఎస్‌లో ఏపీ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్‌కు చెందిన 300 మంది అధికారులు 50 నిముషాల పాటు యోగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా త్రివిక్రమ పాల్గొని యోగాసనాలు వేశారు. యో గా వలన ఏకాగ్రత పెరుగుతుందన్నారు. శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. రోగ నిరోధకశక్తి పెరిగి దీర్ఘకాలిక వ్యాధులు దూరమవుతాయన్నారు. యోగా ప్రోటోకాల్ కార్యక్రమాన్ని శాంతివన్ యోగ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లంకే జనార్ధన్ నిర్వహించారు. ఎస్‌పీ.ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ బి.వెంకట రామిరెడ్డి, డాక్టర్ ఎన్టీటీపీఎస్ ఎస్ఈ పి.శివ రామాంజనేయులు, విజయవాడ జోన్ కమాండెంట్ కృష్ణమాచారి, సెక్రటేరియేట్ ఎ.సి. పి.వి.ఎస్.ఎన్ మల్లికార్జునరావు, హైకోర్టు ఎస్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కె.శ్రీనివాసులు, గన్నవరం ఎయిర్‌పోర్టు అసిస్టెంట్ కమాండెంట్ టి.కె.రావు, విజయవాడ గాట్స్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్, ఎస్సైలు, ఏఎస్సైలు సిబ్బంది, లంకే లక్ష్మి, సుబ్రహ్మణ్యం, ఎ.శ్రీనివాసరావు, ఎన్.కృష్ణవేణి, ఉమా, రఘు, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టగుంట వైసీపీ సర్పంచ్ దాష్టీకం

● పూజారిని చితక్కొట్టిన సర్పంచ్ తెన్నేటి భాస్కరరెడ్డి

● ఆలస్యంగా సంఘటన వెలుగులోకి

● రోడ్డుపై చేపల మేత లారీ వెళ్ల వద్దన్నందుకు దాడి

● ఏప్రిల్ 11న సంఘటన ● విజయవాడలో చికిత్స

● బాధితుడు గొన్నూరు కాశీ విశ్వనాథ్ ప్రసాద్‌రెడ్డి వెల్లడి



నందివాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : గ్రామంలోని రోడ్డు దెబ్బతిన్నందున చేపల మేత లారీ వెళ్లవద్దన్నందుకు ఏప్రిల్ 11న రాత్రి 8 గంటల సమయంలో పుట్టగుంట వైసీపీ సర్పంచ్ తెన్నేటి భాస్కరరెడ్డి, అతని అనుచరులు జుజ్జువరపు అనిల్, కాటూరి రాజా రామచంద్రరావు, యాసిడ్ అనిల్ తనపై దాడి చేసి రోడ్డు మీద పడేసి చితక్కొట్టారని పుట్టగుంట గ్రామ కాపురస్తుడు గొన్నూరు కాశీ విశ్వనాథ్ ప్రసాద్ రెడ్డి శుక్రవారం తెలిపారు. పుట్టగుంటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామ సమస్యలపై తరచూ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాననే దుగ్ధతో ఉన్న వారు రోడ్డు మీద చేపల మేత లోడు లారీ వెళ్లవద్దన్నందుకు తనపై దాడి చేసి కొట్టారన్నారు. తీవ్రంగా గాయపడిన తనను తన భార్య ప్రమీల అంబులెన్స్‌లో గుడివాడ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా, వాళ్లు వెంటనే విజయవాడ రిఫర్ చేయడంతో ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించిందన్నారు. చికిత్స చేయించుకుని తిరిగి వచ్చిన అనంతరం నందివాడ పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. తాను అనేక సార్లు గ్రామ సమస్యలపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు స్పందనలో సైతం ఫిర్యాదు చేశానన్నారు. అధికారులు భాస్కరరెడ్డికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించాడు. కూటమి ప్రభుత్వం వచ్చినా భాస్కరరెడ్డి వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు లేదన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తక్షణం స్పందించి తనపై దాడి చేసిన సర్పంచ్ భాస్కరరెడ్డి, ఆయన అనుచరులపై చర్యలు తీసుకుని, వైసీపీ సర్పంచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. నందివాడ ఎస్సై శ్రీనివాస్‌ను ఈ విషయమై ఫోన్ చేసి వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించ లేదు. ఎస్సై శ్రీనివాస్ మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ బందోబస్తులో ఉన్నట్లు పోలీసు సిబ్బంది తెలిపారు.



మెగా డీఎస్సీ పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

తొలిరోజు మెగా డీఎస్సీకి 87.65 శాతం హాజరు

గవర్నర్‌పేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : నెల రోజుల పాటు జరిగే మెగా డీఎస్సీ తొలి రోజు శుక్రవారం ప్రశాంతంగా జరిగింది. మొదటి రోజు 87.65 శాతం హాజరు నమోదైంది. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన సెషన్-1కు 1,150 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 1,008 మంది హాజరయ్యారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 10 పరీక్షా కేంద్రాలతో పాటు తెలంగాణాకు చెందిన కోదాడలో ఒక పరీక్షా కేంద్రంలో నెల రోజుల పాటు 30 వేల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉంది. విజయవాడలో ఎనిమిది సెంటర్లు, మైలవరం, తిరువూరు, కోదాడలలో ఒక్కొక్క పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) కావడంతో సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్‌ను అమలు చేశారు. తిరువూరు, మైలవరం వంటి దూర ప్రాంతాలకు అభ్యర్థులు చేరుకునేందుకు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. డిఎస్సీ జరుగుతున్న వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలిరోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు కలెక్టర్ తెలిపారు.

బీటెక్ ఎనిమిదో సెమిస్టర్ ఫలితాలు విడుదల

మచిలీపట్నం టౌన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : బీటెక్ ఎనిమిదో సెమిస్టర్ ఫలితాలను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.రాంజీ శుక్రవారం విడుదల చేశారు. 204 మంది రెంగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయగా నూరు శాతం ఉత్తీర్ణులయ్యారు. రిజిస్ట్రార్ ఎన్.ఉష, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ వి.వీరబ్రహ్మాచారి, ఎం.వి.బశ్వేశ్వరరావుపాల్గొన్నారు. పరీక్షల పునః మూల్యాంకనం కోసం జూన్ 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని రిజిస్ట్రార్ తెలిపారు. కాగా, కృష్ణా విశ్వవిద్యాలయం స్టాడింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులైన హైకోర్టు అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌ను శుక్రవారం ఉపకులపతి మర్యాదపూర్వకంగా కలిశారు.

పర్వతనేని కోటేశ్వరరావు మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

ఆటోనగర్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): నవత ట్రాన్స్‌పోర్టు వ్యవస్థాపకులు పర్వతనేని కోటేశ్వరరావు (87) మృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు తన ట్విట్టర్ ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. 1982లోనే దేశంలో మొట్టమొదటిసారిగా నాణ్యమైన రవాణా సేవలకు శ్రీకారం చుట్టి తొమ్మిది రాష్ట్రాలకు సంస్థ కార్యకలాపాలను వ్యాపింపచేసిన కోటేశ్వరరావు వేలాది మందికి ఉపాధి చూపించారన్నారు. కోటేశ్వరరావు మృతి రవాణా రంగానికి తీరనిలోటన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను అని ట్విట్టర్‌లో పోస్టు చేశారు.

టీడీపీ నేతలపై కేసు కొట్టివేత

అవనిగడ్డ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రెండేళ్ల క్రితం అవనిగడ్డలో అప్పటి ఎమ్మెల్యే సింహా ద్రి రమేష్‌బాబుకు వ్యతిరేకంగా నిరసన చేపట్టిన టీడీపీ నేతలపై పెట్టిన కేసును అవనిగడ్డ కోర్టు కొట్టివేసింది. కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్రా సుధాకర్, బండే రాఘవ, మండలి ఉదయ భాస్కర్, బావిరెడ్డి వెంకటేశ్వరరావు, మేడికొండ విజయ్, కొల్లూరి వాసు, మేడికొండ విజయ్, కొల్లూరి ఇమ్మానియేలు, షేక్ బాబావలి, కొమ్ము సుందరరావు, కేన్నం నాగరాజు, కుంబా కృష్ణ నిరసన కార్యక్రమంలో పాల్గొనగా, పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ అనంతరం కేసు ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు కొట్టివేసినట్లు న్యాయవాది కర్రా సుధాకర్ తెలిపారు.

ఖజానాకు రవాణా వసూళ్లు జమ

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

జగ్గయ్యపేటరూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): దారిలో దందా శీర్షికన ఆంధ్రజ్యోతిలో చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద రవాణ శాఖ వసూళ్లపై వచ్చిన కథనంతో అధికారులు ఉలిక్కిపడ్డారు. విజిలెన్స్ అధికారులతో కలిసి చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద రవాణా అధికారులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. గరికపాడు వద్ద నిబంధనలకు విరుద్ధంగా వెళ్తున్న ఎనిమిది వాహనాలకు రూ.50 వేలు జరిమానా వేశారు. చిల్లకల్లు టోల్‌ప్లాజా వద్ద మరో రూ.20వేలు జరిమానా వసూలు చేశారు. ఈ మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేశారు. అనధికార వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తు న్నట్టు ఆధారాలతో ఆంధ్రజ్యోతి వెలుగులోకి తేవటంతో ఇప్పుడు అధికారికంగా జరిమానాలు వేసి ఖజానాకు జమ చేశారు.

ఆటోను ఢీకొన్న కారు

● ఆటో డ్రైవర్ మృతి

పెనుగంచిప్రోలు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : నవాబుపేట క్రాస్ రోడ్డు సమీపంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ జాని (40) మృతి చెందాడు. విజయవాడ వైపు నుంచి చిల్లకల్లు వైపు వెళుతున్న ఆటో ను సడన్‌గా పక్కకు తిప్పడంతో వెనుక వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈఘటనలో ఆటో డ్రైవర్ జానీ తీవ్రంగా గాయపడ్డాడు. ఆటోలో ఉన్న కూరగాయలు చెల్లాచెదురుగా రోడ్డుపై పడాయి. జానీని వైద్యం కోసం నందిగామ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్సై ఎం.ఎస్.కె అర్జున తెలిపారు.

లారీని ఢీకొన్న బస్సు

తోటచర్ల సమీపంలో 65.వ నంబరు జాతీయ రహదారిపై శుక్రవారం హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదే రూట్‌లో వెళుతున్న లారీని ఢీకొంది. అదుపు తప్పిన బస్సు రోడ్డు దిగి చెట్టుకు ఢీకొని ఆగింది. బస్సులో మొత్తం 40 మంది ప్రయాణికులు ఉన్నారు. గుంటూరుకు చెందిన విజయలక్ష్మికి, బస్సు డ్రైవర్ ఎం.రవిశంకర్‌కు గాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బెజవాడకు చేరిన జగ్గయ్యపేట వైసీపీ పంచాయితీ

● తన్నీరుకు వ్యతిరేకంగా తరలిన కార్యకర్తలు

● సజ్జల, అవినాష్‌లకు పట్టణ వైసీపీ అధ్యక్షుడు వట్టెం ఫిర్యాదు

జగ్గయ్యపేట, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): జగ్గయ్యపేట వైసీపీ కార్యాలయంలో బాహాబాహీ అనంతరం పంచాయితీ బెజవాడకు చేరింది. పార్టీ వాట్సప్ గ్రూపులో పట్టణ వైసీపీ అధ్యక్షుడు వట్టెం మనోహర్, అతని అనుచరుల నెంబర్లను దుర్గగుడి మాజీ డైరెక్టర్ నంబూరి రవి తొలగించటంతో ఏర్పడ్డ వివాదం ముదిరి బాహాబాహీకి దారి తీసిన సంగతి తెలిసిందే. రెండు వర్గాల ఫిర్యాదులతో జగ్గయ్యపేట పోలీసులు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల కొందరు నియోజకవర్గ సమన్వయ కర్త తన్నీరు నాగేశ్వరరావు మద్దతుదారులు జిల్లా వైసీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ వద్దకు వెళ్లి పట్టణ వైసీపీ అధ్యక్షుడు వట్టెం మనోహర్‌ను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. దీనిపై చర్చించేందుకు జిల్లా మనోహర ఆయన పిలిచారు. శుక్రవారం నియోజకవర్గంలో పలు గ్రామాల నుంచి నేతలు, కార్యకర్తలతో వట్టెం విజయవాడ వెళ్లారు. జిల్లా అధ్యక్షుడు అవినాష్‌కు నియోజకవర్గంలోని పరిస్థితిని వివరించారు. సీనియర్లను విస్మరించి, కొత్త వారికి పదవులు ఇస్తున్నారని, అందరినీ కలుపుకోవటం లేదని ఫిర్యాదు చేశారు. పార్టీ వేదికలపైనా అవకాశం ఇవ్వటం లేదని, ఇలాగే కొనసాగితే పార్టీకి నష్టం జరుగుతుందని వివరించారు. అనంతరం పార్టీ ముఖ్య నేత సజ్జల రామకృష్ణారెడ్డిని జగ్గయ్యపేటపై దృష్టి సారించాలని కోరారు. అవినాష్ త్వరలోనే ముఖ్యనేతలతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చినట్టు మనోహర్ చెప్పారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్‌బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 540

యోగా శిక్షణ తరగతుల స్థలం మార్పు

గుడివాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2025లో భాగంగా నిర్వహిస్తున్న యోగా శిక్షణ తరగతులను స్థానిక కైకాల కళాభవన్ నుంచి ఐఎంఎ హాల్‌లోకి మారుస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కైకాల కళామందిరంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ నెల 21వ తేదీ వరకు యోగా తరగతులు ఐఎంఏ హాల్లో నిర్వహిస్తామని, స్థలం మార్చిన విషయాన్ని పట్టణ ప్రజలు గమనించాలని కమిషనర్ కోరారు.



యోగాసనాలు వేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక ప్రజావేదికలో ఎమ్మెల్యే వెనిగండ్ల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాసమస్యలను సావధానంగా విన్నఎమ్మెల్యే రాము పలు సమస్యల తక్షణ పరిష్కారించాలని సంబంధిత శాఖల అధికారులకు ఫోన్‌లో ఆదేశాలు జారీ చేశారు.

ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన ప్రధాన సమస్యలు

స్థానిక 11వవార్డుకు చెందిన దివ్యాంగుడు మహ్మద్ ఖయ్యూంకు గత ప్రభుత్వం తప్పిదం కారణంగా రేషన్‌కార్డులో పేరు తొలగించారని, ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల వెంటనే అధికారులతో మాట్లాడి రేషన్‌కార్డులో పేరు నమోదుకు దరఖాస్తు చేయించిన పత్రాలను స్వయంగా ఎమ్మెల్యే ఖయ్యూంకు అందజేశారు. గుడివాడలోని 11వ వార్డు, 14వ వార్డు, మల్లాయిపాలెం, బొమ్ములూరు గ్రామాల్లో డ్రెయినేజీ సమస్యలపై వినతులు వచ్చాయి. బొమ్ములూరులో సీసీ రోడ్డు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, తాగునీటి సమస్యలపై వినతులు అందుకున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నమోదుకు సహాయం చేయాలని నందివాడ మండలం జొన్నపాడుకు చెందిన శివప్రసాద్, లింగవరానికి చెందిన వెంకటలక్ష్మీలు ఎమ్మెల్యేకు వినతిపత్రాలను అందజేశారు. బాధితులు ఆరోగ్య చికిత్సల వివరాలను అడిగి తెలుసుకుని సంబంధిత పత్రాలను అందిస్తే రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వెనిగండ్ల పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ యూనియన్ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని, టిడ్కో కాలనీలో మూడవ అంతస్తులో కేటాయించిన ఫ్లాట్‌ను గ్రౌండ్ ఫ్లోర్‌కు మార్చాలని 67ఏళ్ల వృద్ధురాలు బి.కృష్ణజ్యోతి వినతిపత్రం అందజేశారు. ఇన్‌కం ట్యాక్స్ జాబితాలో ఉన్నారంటే ఫీజు రియంబర్స్‌మెంట్ తొలగించారని, తమకు న్యాయం చేయాలని స్థానిక యానాదుల కాలనీకి చెందిన కె.కనకరాజు వినతీ పత్రం అందజేశారు. జొన్నపాడు విష్ణువిలాసిని ఎస్టేట్స్‌లో విద్యుత్ సమస్యలపై యార్లగడ్డ విమల, స్థానిక 7వ వార్డులో ఇళ్ళకు తాగునీరు సరిగ్గా రావడం లేదని ఏడుకొండలు వినతిపత్రాలను అందజేశారు. తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. టీడీపీ నేత రాంబాబు పాల్గొన్నారు.



ప్రజల సమస్యలను వింటున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

పామర్రును ప్రగతిపథంలో నడిపిద్దాం

● ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

కూచిపూడి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టి కృషితో పామర్రు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు నడుం బిగిద్దామని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. కూచిపూడిలోని వర్తక సంఘ కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక - ప్రగతి పథంలో పామర్రు నియోజకవర్గం కార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి దూరంగా జరిగిన నియోజకవర్గాన్ని ముందు వరుసలో నిలబెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించటంతోపాటు నియోజకవర్గాలు, జిల్లాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. అధికారులు అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. కూచిపూడిని ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ దోనేపూడి శివరామయ్య, మండల పార్టీ కార్యదర్శి వీరంకి తులసీదాస్, కూచిపూడి గ్రామపార్టీ అధ్యక్షుడు గుమ్మడి గోపాలకృష్ణ, పామర్తి శివకుమార్, తహసీల్దార్ మస్తాన్, ఎండీవో జె.విమాదేవి, వివిధ శాఖల అధికారులు, కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాసమస్యల పరిష్కార వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



సుబ్బారావు సత్కరిస్తున్న శ్రీకృష్ణ యాదవ సేవాసంఘం సభ్యులు

మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌కు ఘన సత్కారం

గుడివాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వంలో యాదవులకు సముచిత స్థానం కల్పిస్తున్నారని శ్రీకృష్ణయాదవ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక సేవా సంఘం కార్యాలయంలో ఇటీవల గుడివాడ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన గొరిపర్తి వెంకట నాగ సుబ్బారావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పల్లపోతు వెంకటనాగబాబు, అజయ్‌కుమార్, సీతారామరాజు, తాతారావు, మునీంద్ర, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.



పిచ్చేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు,

యండూరి కి పలువురి అభినందనలు

పమిడిముక్కల, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : మొవ్వ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుడిగా హనుమంతపురానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు యండూరి పిచ్చేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీ కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తున్న పిచ్చేశ్వరరావు మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుడిగా నియమితులవడం పట్ల పలువురు పార్టీ నాయకులు, అభిమానులు ఆయనను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పాలకవర్గ సభ్యుడిగా నియమించడం పట్ల ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా, మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ పరిధిలో రైతుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



అప్పారావును సత్కరిస్తున్న వైసీపీ నాయకులు

వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడిగా అడబాల

గుడివాడ, జూన్ 6(ఆంధ్రజ్యోతి) : వైసీపీ గుడివాడ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు అడబాల అప్పారావు నియమితులయ్యారు. శుక్రవారం స్థానిక భాస్కర్ థియేటర్ వద్ద గల అడబాల కార్యాలయంలో వైసీపీ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు నారాయణరెడ్డి, పాలేటి చంటి, మట్టా జాన్‌విక్టర్, మహ్మమద్ ఖాసిం(అబూ), తోట శివాజీ, చింతల భాస్కరరావు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట ఎరువులతో అధిక దిగుబడులు

● వ్యవసాయ శాస్త్రవేత్త కృష్ణవేణి

పామర్రు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): పచ్చిరొట్ట ఎరువులతోనే పొలానికి అధిక శక్తి వస్తోందని ఘంటసాల వ్యవసాయపరిశోధనా కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త జి.కృష్ణవేణి అన్నారు. జుజ్జవరంలో శుక్రవారం కృషి విజ్ఞాన నోడల్ అధికారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణవేణి మాట్లాడుతూ ఖరీఫ్‌సాగుకు సిద్ధమౌతున్న రైతులు తప్పని సరిగా మేలైన విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. వరిసాగుచేసేటప్పుడు విధిగా పచ్చిరొట్ట ఎరువులు వినియోగించడం వల్ల భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించుకోవచ్చన్నారు. డ్రోన్‌దీదీ పథకం కింద స్వయం సహాయ సంఘ మహిళలు 80శాతం సబ్సిడీతో డ్రోన్ పరికరాన్నిపొంది దాన్ని రైతులకు అద్దెకు ఇవ్వడంతో స్వయం సంవృద్ధి సాధించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విశ్రాంత సహాయ సంచాలకుడు రోశయ్య , శాస్త్రవేత్త సత్యప్రియలలిత ఎం.వెంకటలక్ష్మి, పామర్రు వ్యవసాయాధికారిణి వి.శివనాగరాణి, ఉద్యాన శాఖ అధికారి కీర్తి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త కృష్ణవేణి

ప్రతి ఎకరాకు సాగునీరందిస్తా

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడ్లవల్లేరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో ప్రతీ ఎకరాకు సకాలంలో సక్రమంగా సాగుకు నీరందిస్తామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. విన్నకోటలో పోల్‌రాజ్ మేజర్ డ్రెయిన్ పూడికతీత పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ డ్రెయిన్ పూడిక తీత వల్ల గుడ్లవల్లేరు, చంద్రాల, సింగలూరు, విన్నకోట రైతాంగానికి చేలు ముంపుబారిన పడకుండా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 20 లక్షల నిధులతో పోల్‌రాజ్ మేజర్ డ్రెన్ పూడికతీత పనులను చేస్తునట్టు ఆయన తెలిపారు. నీటి సంఘాల పనితీరును ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత రైతాంగం ఎమ్మెల్యే ఇచ్చిన మాట నెరవేరుస్తూ, రైతులకు అండగా నిలవడాన్ని కొనియాడారు. కార్యక్రమంలో డీసీ చైర్మన్ పాలాటి అంజనేయిలు, డ్రెయినేజీ శాఖ డీఈ గణపతి, ఏఈ రాజ్‌కుమార్, కూటమి నాయకులు పామర్తి సత్తిబాబు, పామర్తి గోపాలకృష్ణ, కాగిత విజయసారథి, పండే శ్రీను, చేకూరు జగన్మోహనరావు, జిల్లా జనసేన పార్టీ సెక్రటరీ పేర్ని జగన్, అడుసుమిల్లి రాము, నందం సుధాకర్, వెంకటేశ్వరరావు, పెనుమాల కాంతారావు, పేర్ని మురళీ, పేర్ని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పూడికతీత పనులను ప్రారంభిస్తున్న వెనిగండ్ల

వైభవంగా సోమేశ్వరస్వామి దేవస్థానం వార్షికోత్సవం

తోట్లవల్లూరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : భద్రిరాజుపాలెంలో అన్నపూర్ణా సమేత సోమేశ్వరస్వామి దేవస్థానం(కొత్త శివాలయం) ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ గూడూరు శ్రీనివాసశర్మ, చదలవాడ ఈశ్వరశర్మ, అర్చకస్వామి జగదీష్‌కుమార్ నేతృత్వంలో గణపతి పూజ, వసంతోత్సవం పూర్ణాముతి త్రిశూల స్నానం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామికి త్రయాహ్నిక దీక్షగా దివ్య కల్యాణోత్సవం, అష్టోత్తర శతకలశ పూజలు కనుల పండువగా నిర్వహించారు. భద్రిరాజుపాలెం, పరిసర గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెండువేల మంది భక్తులకు అన్నసమారాధన చేశారు. సాయంత్రం ఉత్సవ మూర్తులను గ్రామోత్సవం చేశారు. ధర్మకర్త చాగంటి విజయలక్ష్మీ పర్యవేక్షణ చేశారు.



కల్యాణ వైభోగంలో ఉత్సవ మూర్తులు



పూజలు చేస్తున్న వేణుగోపాలరావు

ఘనంగా ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు

గుడివాడ, జూన్ 6(ఆంధ్రజ్యోతి) : స్థానిక పాటిమీద వేంచేసియున్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు అర్చకులు వేదాంతం అప్పలాచార్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తెలుగా చేశారు. ఈ సందర్భంగా విశ్వక్షనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధన, దీక్షా దారుణ, మృత్యుంగ్రహణ, వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు, భక్తులు పాల్గొన్నారు.

పకడ్బందీగా డీఎస్సీ పరీక్ష

గుడ్లవల్లేరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. గుడ్లవల్లేరులో శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల కేంద్రంగా నిర్వహించిన పరీక్షల్లో 133 మంది హాజరు కావల్సి ఉండగా 78 మంది పరీక్షలకు హాజరయ్యారని పరీక్షాకేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ బి.కరుణకుమార్ వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999

AJB-235502

REAL ESTATE

» బెంజిసర్కిల్‌కి 5 Km దూరంలో CRDA LP No.62/24, 45/24 రెరా గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్, హౌసెస్, విల్లాలు, బ్యాంక్ లోన్, స్పాట్ రేజి. ✆ 94404 83810, 95531 29369

AJB- 235433

WANTED

» Quantity and Billing Engineers Required for Civil Construction works. For more Details Please Contact Cell No.73311 37909

AJB- 235324

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

TO-LET

» విజయవాడ - హైదరాబాద్ NH-65 రోడ్డు మూలపాడు (రాజధాని ముఖద్వారం) గ్రామం హైవే North Face బిల్డింగ్ ఆఫీసు/రియల్ ఎస్టేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 93951 77189

AJB- 235119

PLOT FOR SALE

» విజయవాడ, పాత 5వ రూట్, ఐటిఐ కాలేజీ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ 292 గజాలు గల స్థలం అన్ని సౌకర్యాలతో అమ్మకం. ఫైనల్ రేటు 3 కోట్ల 10 లక్షలు సంప్ర. సెల్ : 93934 75164, 93999 96959

AJB-235118

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5%

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

రూ. 220/- కలర్ 30% EXTRA

మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

చిన్నారిని చదివించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల



కేక్ కట్‌చేయిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడ్లవల్లేరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : డోకిపర్రు గ్రామానికి చెందిన మండల ఐటీడీపీ కో ఆర్డినేటర్ జాని కుమార్తె ఆషియా ప్రథమపుట్టిన రోజు సందర్భంగా గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతులమీదుగా కేక్ కటింగ్ చేయించారు. ఆషియాను ఎమ్మెల్యే ఆశీర్వదించారు. చిన్నారిని చక్కటి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. జానీ దంపతులకు ఎమ్మెల్యే ఆశీర్వదించారు.

వ్యాయామం, క్రీడలపై అవగాహన తప్పనిసరి

●ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.శివ నాగమణి

పెదపారుపూడి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): కిశోరి బాలికలకు శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటలు ముఖ్యమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం.శివ నాగమణి తెలిపారు. వెంట్రప్రగడలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం కిశోరి వికాసం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిశోరి బాలికలు ఆటలు ఆడటం, శారీరక వ్యాయామం చేస్తే శరీర ధారుడ్యం కలిగి ఉంటారని, చదువులో చురుగ్గా ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.

నందివాడ : కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సూపర్‌వైజర్ నాగ శిరీష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందివాడ అంగన్‌వాడీ కేంద్రంలో కిశోరి వికాసం బాలికలకు శారీరక వ్యాయామం, క్రీడలు, ఆటల శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. మహిళా పోలీస్ లక్ష్మీ స్రామ్రాజ్యం, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.



కిశోరి వికాసంపై అవగాహన కల్పిస్తున్న నాగమణి

ఇళ్లకు విద్యుత్ స్మార్ట్‌మీటర్లు వద్దు

గుడివాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించి వినియోగదారులను దోచుకోవడానికి చూస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి ఆర్ సీపీ రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్‌లో 'మా ఇంటికి స్మార్ట్‌మీటర్ వద్దు' కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు టీడీపీ అధిష్ఠానం ఇళ్లకు బిగించే స్మార్ట్‌మీటర్‌లను పగలకొట్టాలని పిలుపునిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చాక దూకుడుగా మీటర్లను బిగిస్తోందన్నారు. సీపీఎం నాయకులు మురళీకృష్ణారెడ్డి, పి.రజిని, లంకా సురేంద్ర, విజయకుమార్, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ : ప్రజల కోసం పోరాడుతున్న సీపీఎం నాయకులు బి.వి శ్రీనివాసరావును పోలీసులు వేధిస్తున్నారని ఆయన భార్య అరుణ విమర్శించారు. శుక్రవారం నైజాంపేటలో స్మార్ట్‌మీటర్‌ల ఏర్పాటును అడ్డుకున్న శ్రీనివాసరావును అరెస్టు చేసేందుకు స్థానిక శ్రీకాళహస్తి కాలనీలోని ఆయన ఇంటికి పోలీసులు వచ్చారు. టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు నూరున్నీసా, అరుణ, బి.వి రమణ, ఉత్తర లక్ష్మీ, బొత్స లక్ష్మీవరనమ్మలు తీవ్రంగా ఖండించారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

పనిగంటలను పెంచడం దారుణం

గుడివాడ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : సాంకేతికంగా దేశం అభివృద్ధి చెందుతున్న సమయంలో ఎక్కువ ఉత్పత్తిని సాధించేందుకు అవకాశం ఉన్న రోజుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పనిగంటలను పెంచడం దారుణమని ఐద్వా పట్టణ కార్యదర్శి పి.రజిని విమర్శించారు. శుక్రవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలతో రాత్రిపూట పనిచేయించడం వలన వారిపై వేధింపులు పెరిగే ప్రమాదముందన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌సీపీ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేపాని కొండ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఒకరిపై బైండోవర్ కేసు

గుడివాడ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మల్లాయిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తిపై బైండోవర్ కేసు కట్టి తహసీల్దార్ రామకోటేశ్వరరావు ముందు శుక్రవారం హాజరుపర్చినట్లు రూరల్ ఎస్సై చంటిబాబు తెలిపారు. బక్రీద్ సందర్భంగా గోవధ జరుగకుండా ముందస్తు చర్యగా అతన్ని అరెస్టు చేసి, బైండోవర్ కేసు కట్టినట్లు చెప్పారు. బక్రీద్‌కి ఎటువంటి అల్లర్లు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు



పామర్రులో బహుమతులు అందుకున్న విద్యార్థులు

పెదపారుపూడి, జూన్ 5 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ సందర్శన నిత్యజీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాస్ తెలిపారు. పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతులు ముగింపు , బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదివితే, తక్కువ సమయంలోనే ఎక్కువ జ్ఞానం పొందవచ్చన్నారు. అనంతరం వివిధ రకాల విద్యా సంబంధిత కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ముగింపు రోజు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమీరా, గ్రంథాలయ అధికారులు ఎం.వి.ఎస్.లక్ష్మీ తెలిపారు అవిర్నేని వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి, గ్రంథాలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

గుడివాడ రూరల్ : చౌటపల్లి గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రత్నచంద్ ఆధ్వర్యంలో చిత్రలేఖనం, వ్యాసరచన, వివిధ రకాల పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు గ్రామ ప్రముఖులు అట్లూరి నాగేంద్ర ప్రసాద్ బహుమతులు ప్రదానం చేశారు.

పామర్రు : ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పోటీతత్వాన్ని చిన్నతనం నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలని గ్రంథాలయాధికారులు ఎం. ఝాన్సీరాణి సూచించారు. స్థానిక గ్రంథాలయంతోపాటు జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో వివిధ అంశాల్లో చిన్నారులకు కొనసాగుతున్న వేసవిశిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వివిధ అంశాల్లో గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో, వినాగసురేష్,గుమ్మడి ఉషాదేవి పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు : వేసవి శిక్షణా తరగతులు గత 45 రోజులుగా గుడ్లవల్లేరు శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తుండగా శుక్రవారం ముగింపు వేడుకలు నిర్వహించారు. కథలు, స్కిట్‌లు, ఆటలు వంటి వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా లయన్స్ మాజీ గవర్నర్ వైవీసీ ప్రసాద్, అతిదులుగా గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిమ్మగడ్డ శశికళ, విమలాదేవి, గ్రంథాలయాధికారిణి టి.వాణి తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు : తోట్లవల్లూరు శాఖా గ్రంథాలయంలో మే 28 నుంచి జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. పంచాయతీ కార్యదర్శి రవికుమార్, టి సుధాకర్, గ్రంథాలయాధికారి బాబూరావు పాల్గొన్నారు.



తోట్ల వల్లూరులో వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులు



బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	122, 131, 142
చికెన్ విత్ స్కిన్	234
చికెన్ స్కిన్‌లెస్	244
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 540	

మండుతున్న ఎండలు



అవనిగడ్డ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): రోహిణి కార్తెలో ఎండలు మండిపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఒక వైపు గాలి లేకపోవటం, మరో వైపు మండుతున్న ఎండలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, చిన్నారులు ఎండ వేడిమికి అల్లాడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే 216 జాతీయ రహదారి ఉదయం 11గంటలకే బోసిపోయి నిర్మానుష్యంగా దర్శనమిస్తోంది. మరో నాలుగు రోజులపాటు ఉంటాయంటున్నారు.ఇటీవల నాలుగు రోజులపాటు అడపాదడపా వర్షాలు కురిసినప్పటికీ ఎండలు మండిపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.



సామూహిక సత్యవ్రతాల్లో పాల్గొన్న మహిళలు

వైభవంగా సామూహిక సత్యదేవుని వ్రతాలు

అవనిగడ్డ, జూన్ 6(ఆంధ్రజ్యోతి): లక్ష్మీనారాయణస్వామి ఆలయ ఆవరణలోని ఆస్థాన మండపంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన వ్రతాల్లో ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు-అన్నపూర్ణ దంపతులు ఉచితంగా పూజా సామగ్రిని అందించారు. అర్చకు వ్రతవిధానాన్ని వివరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



అధ్వాన్నంగా ఉన్న రహదారి

అధ్వానంగా మోదుమూడి ప్రధాన రహదారి

అవనిగడ్డ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మోదుమూడి ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. మాజీ సీఎం రాజశేఖరరెడ్డి హయాంలో ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి మౌలిక వసతులతోపాటు రహదారి సౌకర్యం కల్పించారు. ఆ తరువాత ఈ రహదారి అధ్వానంగా మారటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి మొత్తం అడుగుకో గొయ్యిలా తయారైంది. ఈ రహదారిపై ప్రయాణించాలంటేనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం రహదారి నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రజలు కోరుతున్నారు.



మాట్లాడున్న సర్పంచ్ దాసరి విజయ్ కుమార్

ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అవనిగడ్డ రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయ్‌కుమార్ కూలీలకు సూచించారు. పులిగడ్డలో జరుగుతున్న పనులను పరిశీలించారు. నిరుపేదలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, ఉపాధి మేట్ తండు రమేష్ పాల్గొన్నారు.

డీఎస్సీ-2025కు 150 మంది హాజరు

పెడన రూరల్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ-2025కు నందమూరు వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 181 మందికి 150 మంది అభ్యర్థులు హాజరయ్యారని కేంద్ర పరిశీలకులు పి.అశోక్‌కుమార్ తెలిపారు.

బీచ్ అంతా.. కేరింత









మచిలీపట్నంలో మసులా బీచ్ ఫెస్టివల్ రెండో రోజూ అదే ఉత్సాహం కొనసాగింది. పర్యాటకులు సందడి, వారు చేసిన కేరింతలు సముద్ర కేరాటాల హోరుతో మరింత హోరెత్తించాయి. క్రీడాకారులు ఆటల పోటీలు, కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు పర్యాటకులను ఆకట్టుకున్నాయి. శుక్రవారం రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో సంప్రదాయ కళల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. మచిలీపట్నం కళాకారుల కోటాటం. ఘంటసాల మండలం చిట్టూర్పు డప్పు కళాకారులు నాంచారయ్య బృందం ప్రదర్శన ఆకర్షించాయి. శివజ్యోతి బృందం కూచిపూడి నాట్యాంశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యుత్ దీపాలంకరణలో, మత్స్యకారుల జీవితాలను కళ్లకు కట్టేలా పడవల్లో ప్రయా ణం చేస్తున్నట్లుగా ఏర్పాటు చేసిన ఆర్ట్స్ ప్రత్యేకంగా యాత్రికులను ఆకర్షిస్తున్నాయి.

- మచిలీపట్నం,కృత్తివెన్ను





వైసీపీ కార్పొరేటర్లు విమర్శలు మానుకోవాలి : టీడీపీ

మచిలీపట్నం టౌన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : చేతకాని వైసీపీ కార్పొరేటర్లు విమర్శలు చేసే బదులు రాజీనామా చేసి మాట్లాడాలని మచిలీపట్నం టీడీపీ నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకట స్వామి విమర్శించారు. మచిలీపట్నం టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచి ప్రజలకు సేవ చేయాల్సిన వైసీపీ కార్పొరేటర్లు ప్రజల సమస్యలు తీర్చకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. మచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులను విమర్శించడం మానుకోవాలని, లేని పక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర గెలిచిన ఏడాదిలో మచిలీపట్నం అభివృద్ధి కోసం ఎన్నో నిధులు తెస్తున్నారని, ఆ నిధులు కౌన్సిల్‌లో పెట్టకుండా దుర్వినియోగం చేస్తున్నారన్నారు. అనుమతులు లేని వైసీపీ కార్యాలయాన్ని కోటలా కట్టుకున్నారని, హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినా భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి వైసీపీ కార్పొరేటర్లు ఎందుకు అజెండాలో పెట్టడం లేదని ప్రశ్నించారు. సమావేశంలో టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బచ్చుల అనిల్‌కుమార్, టీడీపీ కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్, 45వ డివిజన్ ఇన్‌చార్జి పి.వి. ఫణికుమార్, 25వ డివిజన్ ఇన్‌చార్జి బొడ్డు శ్రీనివాస్, 14వ డివిజన్ ఇన్‌చార్జి అడపా రత్నాకర్, 32వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జి నారగాని కృష్ణ పాల్గొన్నారు.

నూతన సాంకేతికను అందిపుచ్చుకోవాలి

ఘంటసాల, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): సాగులో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. లంకపల్లిలోని రైతు సేవా కేంద్రం వద్ద శుక్రవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు సాగు అంశాలపై భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి శాస్త్రవేత్తలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. నూతన వంగడాలు, సాంకేతికతపై రైతులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ నవీన్ మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం విధులు, భూసార పరీక్షలు, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, సార్వా పంటకు అనుకూల వరి రకాల గురించి వివరించారు. ఏవో కె.మురళీకృష్ణ మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ శాఖలు ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ అనిత, సర్పంచ్ డి.విజయలక్ష్మి, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ నవీన్

వైభవంగా వాసవీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవం

చల్లపల్లి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : దివిసీమలోని మొట్టమొదటి వాసవీమాత ఆలయం పురిటిగడ్డలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో నూతన శిఖర, ధ్వజ దండ, అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. ఉదయం చతుష్ఠానార్చనలు, గర్తన్యాసము, రత్నన్యాసం, యంత్రస్థాపన, ఉదయం9.37లకు ప్రతిష్ఠా మహోత్సవం, పూర్ణాహుతి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆర్యవైశ్య సంఘీయులు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. పురిటిగడ్డ ఆర్యవైశ్యసంఘ అధ్యక్ష కార్యదర్శులు బెజవాడ వరప్రసాద్, గోళ్ల వెంకట శివసుబ్బారావు, కోశాధికారి భృగుమళ్ల దుర్గాప్రసాద్, బెజవాడ శశికుమార్, కాటేపల్లి నారాయణ, కోపూరి వెంకటేశ్వరరావు, జె.శేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. చల్లపల్లి ఎస్సై సుబ్రహ్మణ్యం, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సన్నిధి నాగసాయి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నసమారాధన జరిగింది.



అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ చేస్తున్న దంపతులు

ప్రతిభా అవార్డులకు ఎస్‌వీఎల్ కళాశాల విద్యార్థుల ఎంపిక

అవనిగడ్డ, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ ఎస్‌వీఎల్ కళాశాలలో చదువుతూ ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన ఇద్దరి విద్యార్థినులకు ప్రతిభా అవార్డులు లభించాయి. అవనిగడ్డకు చెందిన కుప్పా పావని, షేక్ హుమేరా కౌసర్‌లో సీఈసీలో జిల్లాస్థాయి లో ప్రథమ స్థానం సాధించగా, బోర్డు వారిని ప్రతిభా అవార్డులకు ఎంపిక చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ నెల 9న కలెక్టర్ నుంచి అవార్డులు అందుకుంటారన్నారు.

జాతీయ ఉపకార వేతనానికి..

నాగాయలంక : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌కు 2024 విద్యాసంవత్సరానికి కమ్మనమోలు పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు నాగులపాటి వెంకట నాగస్రవంతి, దుమ్ము ప్రణిత ఎస్తర్, పొనమాల సౌజన్య అర్హత సాధించారని హెచ్‌ఎం మాచర్ల రజని తెలిపారు. నాలి పాఠశాలకు చెందిన విద్యార్థులు విశ్వనాథపల్లి వర్షిత, దండిప్రోలు యువరాజు,భావదేవరపల్లి పాఠశాలకు చెందిన పి.మోహన రూప, నంగేగడ్డ పాఠశాలకు చెందిన నాదెళ్ల హర్ష వర్ధన్, నాగాయలంక జడ్పీ హైస్కూల్‌లో ఎస్.మేఘన, పి.రీతి, జి.లిఖిత స్కాలర్‌షిప్‌కు అర్హత సాధించారని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తెలిపారు. వీరికి సంవత్సరానికిరూ.12వేల చొప్పున అందజేస్తారని ఎంఈవోలు టి.వి.ఎం.రామదాసు, ఎ.రామారావు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న దుట్టా ఉమామహేశ్వరరావు

సాయిబాబా మందిరం 16వ వార్షికోత్సవం నేడు

నాగాయలంక, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భావదేవరపల్లిలో కొలువైన శ్రీ షిర్డి సాయిబాబా సత్సంగ సమాధి మందిరం 16వ వార్షికోత్సవం ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మందిర వంశపారంపర్య ధర్మకర్తగా తుటారం చక్రవర్తి ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఆకెళ్ల దేవనాథన్ శర్మ బ్రహ్మత్వంలో జరుగుతాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, మండలి రాజేష్, మత్తి వెంకటేశ్వరరావు, మండలి ఉదయభాస్కర్ పాల్గొంటారు.

వైభవంగా ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠా మహోత్సవం



పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ దంపతులు

గూడూరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : తరకటూరులోని భూసమేత చెన్నకేశవ స్వామి ఆలయ ధ్వజ స్తంభ పునఃప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఆయన సతీమణి శిరీష స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణలతో శోభాయమానంగా ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కాట్రగడ్డ కేశవ, డీసీ చైర్మన్ పోతన స్వామి, కూటమి నాయకులు కాట్రగడ్డ సత్యనారాయణ, ఎర్రపోతు అయ్యప్ప, కేశవ, కాట్రగడ్డ రత్నబాబు, సోమయ్య, కృష్ణరాంబాబు, మునీశ్వరరావు, ఎన్‌ఏ బేగ్, భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన ప్రతిష్ఠా మహోత్సవాలు

ఘంటసాల, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): బాలపార్వతీ సమేత జలదీశ్వరస్వామి ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ ద్వారకా ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు శుక్రవారం ఉదయం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎద్దుల బండిపై శ్రీకృష్ణుని మూల విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధన పూజ, మృత్సంగ్రహణ, అంకురారోహణ, గణేశాది నవగ్రహ హోమా జరిగాయి. బ్రహ్మశ్రీ చావలి దుర్గామల్లికార్జున దీక్షితుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.



శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

అందుబాటులో వరి విత్తనాలు

పెడన రూరల్ : రైతులకు వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి నూరున్నిస్సా తెలిపారు. ఉరివి గ్రామంలో 12-62, 13-18, 12-24, 10-61, బీపీటీ 5204 రకాల విత్తనాలు అందించనున్నట్లు తెలిపారు. ఎకరానికి 25 కేజీల బ్యాగ్ 950 రూపాయల చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. కూటమి నాయకులు గోపాలకృష్ణ, ఉమామహేశ్వరరావు, గోవర్దన్, రాంబాబు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

చల్లపల్లి, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని రాజధాని అమరావతిలో ఐదెకరాల స్థలంలో ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించటంతో ఆర్యవైశ్యులు సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జల్లూరు ప్రసాద్ పర్యవేక్షణలో ఆర్యవైశ్యసంఘ నేతలు అన్నవరపు పాండురంగారావు, వరదా హరిగోపాల్, తమ్మన సతీష్‌కుమార్, బొగ్గవరపు శ్రీనివాసరావు, కొల్లిపర సురేంద్ర, వరదా రాజశేఖర్, దింటకుర్తి జ్యోతి, గోళ్ల వెంకటరత్నం, కొల్లిపర సాంబశివరావు, ఉరిమి మణికాంత్ పాల్గొన్నారు.



చల్లపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నేతలు

అభివృద్ధి పనుల పరిశీలన

కోడూరు, జూన్ 6 (ఆంధ్రజ్యోతి): బీసీ, ఎస్సీ వసతిగృహాల అభివృద్ధి పనులు ఈ నెల 10లోపు పూర్తి చేయాలని జనసేన నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. కోడూరులోని పలు వసతిగృహాలను పరిశీలించారు. శ్రీరామపురంలోని బాలుర బీసీ వసతిగృహంలో రూ.19.50లక్షలు, కోడూరు శివారు స్వతంత్రపురంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో రూ.13.50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు.

కార్మికుల నిరసన

మచిలీపట్నం టౌన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : కార్మిక ప్రయోజనాలు హరిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాలకు రాష్ట్రాలు వంత పాడుతున్నాయని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏఐటీయూసీ, సీఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో కలసి మచిలీపట్నం బందెలదొడ్డి ప్రాంగణంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మికుల పని వేళలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు బూర సుబ్రహ్మణ్యం, యర్రంశెట్టి ఈశ్వరరావు, చిరువోలు జయరావు, కార్మికులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణ తరగతులు



సభలో ప్రసంగిస్తున్న మునిసిపల్ కమిషనర్ బాపిరాజు

మచిలీపట్నం టౌన్, జూన్ 6 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. ఉప గ్రంథాలయాధికారి నగేష్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈడేపల్లి గ్రంథాలయ శిక్షణా తరగతుల ముగింపు సభలో కమిషనర్ బాపిరాజు, మచిలీపట్నం సబ్ జైలు సూపరింటెండెంట్ రమేష్, డీవైఈవో శేఖర్ సింగ్ పాల్గొని విజేతలకు బహుమతు లు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రజ్ఞస్థాయి, సంపూర్ణ వికాసానికి వేసవి శిక్షణా తరగతులు దోహదపడతగాయన్నారు. ఉస్మాన్‌బాషా, పి.వి. ఫణికుమార్, ఉ పాధ్యాయులు శేషగిరిరావు, పోతురాజు, పి. హరిషన్‌రావు, కేశవ, వనజ, హరిశ్రీ విద్యార్థులు, గ్రంథాలయాధికారివెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

గూడూరు: గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని గూడూరు సర్పంచ్ లింగం సులోచనారాణి విజయ్‌కుమార్ అన్నారు. గూడూరు గ్రంథాలయంలో శిక్షణ తరగతులు అనంతరం నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులు లింగం విజయ్‌కుమార్, జిల్లా గ్రామీణ వైద్యుల సంఘం కార్యదర్శి ఎండి బషీర్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ ఎండీ సలీం బహుమతులు అందజేశారు. గ్రంథాలయ నిర్వాహకులు వై. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పెడన : పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు శుక్రవారం వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రమేష్, గణేష్, టీడీపీ నాయకుడు వహబ్‌ఖాన్, రౌతుల పైడిరాజు, సేనాపతి అజయ్ పాల్గొన్నారు.



పెడనలో బహుమతులు అందుకున్న విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర :88024 89999
AJB-235502

WANTED
» Quantity and Billing Engineers Required for Civil Construction works. For more Details Please Contact Cell No.73311 37909
AJB- 235324

TO-LET
» విజయవాడ - హైదరాబాద్ NH-65 రోడ్డు మూలపాడు (రాజధాని ముఖద్వారం) గ్రామం హైవే North Face బిల్డింగ్ ఆఫీసు/రియల్ ఎస్టేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 93951 77189
AJB- 235119

PLOT FOR SALE
» విజయవాడ, పాత 5వ రూట్, ఐటీఐ కాలేజీ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ 292 గజాలు గల స్థలం అన్ని సౌకర్యాలతో అమ్మకం. ఫైనల్ రేటు 3 కోట్ల 10 లక్షలు సంప్ర. సెల్ : 93934 75164, 93999 96959
AJB-235118

REAL ESTATE
» బెంజిసర్కిల్‌కి 5 Km దూరంలో CRDA LP No.62/24, 45/24 రెరా గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్స్, హౌసెస్, విల్లాలు, బ్యాంక్ లోన్, స్పాట్ రీజి. ✆ 94404 83810, 95531 29369
AJB- 235433

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 11610, 99854 11331

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234